TELTEL/2023/88710

# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU




ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

www.telanganamuchatlu.in

వరంగల్ సంపుటి : 3 సంచిక : 241 గురువారం 29 - 1 - 2026 పేజీలు : 08 వెల : 5 www.telanganamuchatlu.in

## వికసిత్ భారత్ వైపు

# దేశం పయనిస్తోంది



- పదేళ్లలో పేదల కోసం 4కోట్ల ఇళ్ల నిర్మాణం
- జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు
- వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల ద్వారా సేవలు
- ఆయుష్మాన్ భారత్‌తో కోట్లమందికి వైద్యం
- వరిధాన్యం ఉత్పత్తిలో ప్రపంచంలో నంబర్ వన్
- అక్వా, పాల ఉత్పత్తుల్లో భారత్ ముందంజ
- గత 11 ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి
- జిఎస్‌టి శ్లాబుల తగ్గింపుతో పెరిగిన కొనుగోలు శక్తి
- పవర్ టెక్నాలజీ హబ్‌గా రూపొందుతున్న భారత్
- గ్రీన్ ఎనర్జీ రంగంలో పవర్ హౌస్‌గా భారత్
- పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం

తెలంగాణ ముచ్చట్లు

న్యూఢిల్లీ, జనవరి 28 : దేశం వికసిత్ భారత్ వైపు పయనిస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చెప్పారు. పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత పదేళ్లలో పేదల కోసం 4కోట్ల ఇళ్లు కట్టించామని, జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు అందిస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు. 'పదేళ్లలో 25కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చాం. సామాజిక న్యాయం ప్రాతిపదికన కేంద్రం పనిచేస్తోందన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి రోజైన బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయసభల్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగిస్తూ...వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల ద్వారా సేవలు విస్తరించాం. ప్రతి పౌరుడికి జీవిత బీమా కల్పించడం ప్రభుత్వ లక్ష్యం. ఆయుష్మాన్ భారత్‌తో కోట్లమందికి వైద్యసేవలందిస్తున్నాం. వరి ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారత్ నెం1 స్థానంలో నిలిచింది. అక్వా, పాల ఉత్పత్తుల్లో భారత్ ముం దంజలో ఉందని రాష్ట్రపతి వెల్లడించారు. దేశంలో స్పేస్ టూరిజం అభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నాయని రాష్ట్రపతి అన్నారు. భవిష్యత్‌లో అంతరిక్షంలో భారత స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని, జమ్మూకశ్మీర్‌లో అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మించామని గుర్తు చేశారు. గత 11 ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందిందని రాష్ట్రపతి చెప్పారు. అవినీతి కట్టడితో ప్రభుత్వ ప్రజాధనాన్ని సద్వినియోగం చేస్తోంది. జిఎస్‌టి స్లాబ్‌ల తగ్గింపుతో దేశ ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. యూరోపియన్ యూనియన్‌తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకున్నాం. రూ.12లక్షల వార్షిక ఆదాయం వరకు ఆదాయపు

2లో

## మహారాష్ట్ర రాజకీయాల్లో

# తీరని విషాదం



- విమాన ప్రమాదంతో డిప్యూటీ సిఎం అజిత్ పవార్ దుర్మరణం
- పవార్‌తో పాటు ఇద్దరు సహాయకులు, ఇద్దరు పైలెట్లు మృతి



తెలంగాణ ముచ్చట్లు

ముంబై, జనవరి 28 : మహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాద ఘటన చోటు చేసుకుంది. ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ అనంతరావు పవార్ బుధవారం బారామతి దగ్గర చార్టర్డ్ విమానం కూలిపోవడంతో దుర్మరణం చెందారు. ఈ ఘటనలో ఆయనతోపాటు విమానంలో ఉన్న మరో నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. ముంబై నుంచి బారామతి వెళ్తున్న ఈ ప్రైవేట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఉదయం 8:45 గంటల సమయంలో క్రాష్ అయినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. అజిత్ పవార్ వయసు 66 సంవత్సరాలు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ప్రయాణిస్తోన్న విమానం బారామతిలో ల్యాండ్ అయ్యే సమయంలో కుప్పకూలినట్టు తెలుస్తోంది. కూలిన వెంటనే విమానం నుంచి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో విమానం రెండు ముక్కలైంది. అందులోని వారంత కాలి బూడిదయ్యారు. అజిత్ పవార్.. బారామతిలో బహిరంగ సభకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్టు సమాచారం. ఘటనాస్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కూలిపోయి అగ్నికి ఆహుతైన విమానంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ తోపాటు, మరో ఇద్దరు సిబ్బంది ఒక పీఎస్ఓ, ఒక సహాయకుడు మరో ఇద్దరు పైలట్, కో-పైలట్ మొత్తం ఐదుగురు ఉన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, విమానంలో ఉన్న ఏ ఒక్కరూ ఈ ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడలేదని డీజీసీఏ అధికారికంగా ప్రకటించింది. అజిత్ పవార్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అజిత్ పవార్ వర్గం అధ్యక్షులు. మహారాష్ట్రలో అత్యధిక కాలం ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన నాయకుడు. 2024 డిసెంబరు 5 నుంచి దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా ఉన్న మహాయుతి ప్రభుత్వంలో ఏక్‌నాథ్ షిండేతో కలిసి డిప్యూటీ సీఎంగా పనిచేస్తున్నారు. ప్రమాదం వార్త తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి రక్షణ సిబ్బంది, పోలీసులు, ఫైర్ సర్వీస్ బృందాలు చేరుకున్నాయి. డిప్యూటీ సీఎం విమాన ప్రమాదంలో చనిపోయారన్న వార్త తెలిసి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, మరో ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఇతర నాయకులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రభుత్వం, ప్రతిపక్షాలు ఈ దుర్ఘటనపై తీవ్ర ఆవేదన, దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాయి. ప్రజలు పెద్ద ఎత్తున ఘటనాస్థలానికి చేరుకున్నారు. బారామతి

2లో

# దేశానికే రోల్‌మోడల్‌గా డిజాస్టర్ మేనేజిమెంట్

- రూ.100 కోట్లతో అత్యాధునిక పరికరాలు
- రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ శిక్షణా కేంద్రం
- క్షేత్రస్థాయి వరకు అడ్వాన్సుడ్ వెదర్ స్టేషన్లు ఏర్పాటు
- రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



తెలంగాణ ముచ్చట్లు

హైదరాబాద్, జనవరి 28 :ప్రకృతి విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొని వీలైనంతవరకూ ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా రాష్ట్రంలో ప్రకృతి విపత్తుల నిర్వహణా సంస్థ విభాగాన్ని బలోపేతం చేసి దేశానికి ఒక రోల్ మోడల్‌గా ఉండేలా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఎటువంటి విపత్తులనైనా ఎదుర్కొనేలా వంద కోట్ల రూపాయిలతో అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించి బుధవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో విపత్తుల నిర్వహణా విభాగం, సర్వీసెస్, ఎస్‌డిఆర్‌ఎఫ్, హైడ్రా, ఐ సిసిసి విభాగాలతో సమావేశం నిర్వహించి ఎలాంటి పరికరాలను కొనుగోలు చేయాలన్న విషయంపై సుదీర్ఘంగా చర్చించారు. వరదలు, అగ్ని ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో త్వరితగతిన స్పందించడానికి ఖచ్చితమైన సమాచార వ్యవస్థ,

2లో



## కరీంనగర్ కార్పొరేషన్‌లో

# కాంగ్రెస్ జెండా ఎగరాలి

- అభ్యర్థుల ఎంపికకు సమర్థత ఆధారంగా సర్వే
- పట్టణాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో సాగుతున్నాం
- డిసిసి సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ ముచ్చట్లు

కరీంనగర్,జనవరి28 :కరీంనగర్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ లో అభ్యర్థుల ఎంపికకు 66 సీట్లలో సర్వే జరుగుతుందని.. ఎవరికివారు అంచనా వేసుకోండని ఆశావహులకు సూచించారు. బుధవారం కరీంనగర్ డీసీసీ ఆఫీసులో మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి ఆశావహులతో జరిగిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ

2లో

## మున్సిపల్ ఎన్నికల్లోనూ

# సత్తా చాటుతాం

- పార్టీ పనితీరు, గెలుపు అవకాశాలు లక్ష్యంగా ఎంపిక
- పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ ఆధ్వర్యంలో అభ్యర్థుల ఎంపిక
- సిఎం లేనప్పుడు మంత్రులు తనను కలవడంలో తప్పలేదు
- మిడియాతో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



తెలంగాణ ముచ్చట్లు

ఖమ్మం, జనవరి 28 : మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక అనేది కేవలం ఒకరిద్దరి నిర్ణయం కాకూడదని, అత్యంత పారదర్శకంగా , సమిష్టిగా సాగాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆయా మున్సిపాలిటీల బాధ్యతలు చూస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు , సీనియర్ నాయకులు అందరూ కలిసి చర్చించి, ఏకాభిప్రాయంతో అభ్యర్థులను ఖరారు చేయాలని సూచించారు. ఖమ్మం జిల్లాలో మీడియాతో మాట్లాడిన భట్టి.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అందరూ మున్సిపల్ ఎన్నికలను సీరియస్ గా తీసుకొని పార్టీ నేతలను సమన్వయం

2లో

# జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలి

- ఆదివాసలు అస్తిత్వం దెబ్బతినకుండా మార్పులు
- భక్తులకు వసతి కల్పించేలా జాతరకు భారీగా ఏర్పాట్లు
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



తెలంగాణ ముచ్చట్లు

ములుగు, జనవరి 28 : సమక్క సారలమ్మ జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క) అన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర వద్ద ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ లో బుధవారం జాతరను ప్రెస్ కవరేజ్ చేస్తున్న వివిధ మీడియా సంస్థలకు చెందిన జర్నలిస్టు లకు, మీడియా ప్రతినిధులకు మంత్రి సీతక్క టీ షర్ట్ లను పంపిణీ చేశారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ, కోట్లాది మంది భక్తుల

2లో

## సుప్రీం ఆదేశాలతో

# అనర్హతపై స్పీకర్ విచారణ

- ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు నోటీసులు జారీ
- 30న ఉదయం స్పీకర్ కార్యాలయంలో హాజరు కావాలని ఆదేశం



తెలంగాణ ముచ్చట్లు


హైదరాబాద్, జనవరి 28 : తెలంగాణ రాజకీయాల్లో ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల అంశంపై సుప్రీంకోర్టు సీరియస్ కావడంతో.. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వేగం పెంచారు. ఇందుకు సంబంధించి తాజాగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు స్పీకర్

2లో

## పేదల నోరు కొడుతున్న

# ప్రధాని మోడీ

- ఉపాధిని మార్చడంపై నిరసనలో మహేశ్ కుమార్




తెలంగాణ ముచ్చట్లు

మెదక్, జనవరి 28 : ప్రధాని మోడీ పేదవాళ్ళ నోటికాడి ముద్దను లాక్కోవాలని చూస్తున్నాడని టీ పీసీసీ చీఫ్ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ ఫైర్ అయ్యారు. జాతీయ ఉపాధి హామీ చట్టం పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని ఖండిస్తూ మెదక్ జిల్లాలో నరేగా బచావో, బీజేపీ హటావో నినాదంతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. మోడీ గరీబోళ్లను కష్ట

2లో

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# తక్కువ సమయంలో దర్శనం

**- జాతర ఏర్పాట్లు అభినందనీయం: భక్తుల హర్షం**

**తెలంగాణ ముచ్చట్లు :**

ములుగు,జనవరి28 : శ్రీ సమ్మక్క-సారలమ్మ మేడారం మహాజాతర సందర్భంగా ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం చేపట్టిన ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈసారి మేడారంలో తక్కువ సమయంలో దర్శనం జరుగుతోందన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో సిఎం ప్రచారం

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఆయన.. నెలాఖరుకు స్వదేశానికి తిరిగి వస్తారు. ఫిబ్రవరి 3న నల్గొండ జిల్లా మిర్యాల గూడ, 4న కరీంనగర్ జిల్లా జగిత్యాల, 5న రంగారెడ్డి జిల్లా చేవెళ్ల, 6న భూపాలపల్లి, 7న మెదక్, 8న నిజామాబాద్‌లో సీఎం రేవంత్ పర్యటిస్తారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగాతొలిరోజు 890మందిఅభ్యర్థులనుంచి 902 నామినేషన్లు దాఖలయ్యాయి.వీరిలో 382 మంది కాంగ్రెస్ అభ్యర్థులు, 258 మంది బీఆర్ఎస్ అభ్యర్థులు, 169 మంది బాజపా అభ్యర్థులు ఉన్నారు.

# నేడు మేడారంకు కేంద్ర గిరిజన శాఖ మంత్రి జుయల్ ఓరం

మొదటిపేజీ తరువాయి

మంత్రిని కలిసి సమ్మక్క సారలక్క జాతర ఆహ్వాన పత్రికను రాష్ట్ర ప్రభుత్వం తరపున అందించారు. అలాగే, ఈ జాతర ప్రత్యేకతను వివరించడంతో పాటు జాతర ప్రాశస్త్యతను చెప్పడంతో కేంద్ర మంత్రి తప్పకుండ జాతరలో పాల్గొంటానని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగానే కేంద్ర మంత్రి ఈ జాతరకు హాజరవుతున్నారు. హెలిప్యాడ్ ద్వారా ఉదయం మేడారం కు కేంద్ర మంత్రి చేరుకుంటారు. అక్కడ మంత్రి అడ్లూరి, కేంద్ర మంత్రిని ఆహ్వానం పలికి కేంద్ర మంత్రిని వెంటబెట్టుకొని సమ్మక్క సారలక్క దేవస్థానాన్ని చేరుకొని ప్రత్యేక పూజలు చేయనున్నారు.

# సుప్రీం ఆదేశాలతో అనర్హతపై స్పీకర్ విచారణ

మొదటిపేజీ తరువాయి

నోటీసులు అందాయి. ఇందులో భాగంగా ఉదయం 10:30 గంటలకు బీఆర్ఎస్ ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరగనుండగా.. మధ్యాహ్నం 12:00 గంటలకు బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరగనుంది. ఎమ్మెల్యేల అనర్హత అంశంలో జాప్యం జరుగుతోందని భావించిన సుప్రీంకోర్టు ఈ నెల 19న స్పీకర్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. చర్యలు తీసుకోకపోతే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించిన నేపథ్యంలో, స్పీకర్ పెండింగ్‌లో ఉన్న ముగ్గురు ఎమ్మెల్యేలుదానం నాగేందర్, కడియం శ్రీహరి, డాక్టర్ సంజయ్ అంశాన్ని పరిశీలిస్తున్నారు. ఇప్పటికే అరికపూడి గాంధీ సహా మరో ఏడుగురికి 'క్లీన్ చిట్' లభించిన సంగతి తెలిసిందే. అయితే మిగిలిన ఎమ్మెల్యేలతో పోలిస్తే దానం నాగేందర్ కేసు భిన్నమైనది. ఆయన బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూనే 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బి-ఫామ్‌పై ఎంపీగా పోటీ చేశారు. ఇది స్పష్టమైన ఫిరాయింపు కిందకు వస్తుందని.. అందుకే ఆయనపై అనర్హత వేటు పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సమాచారం. ఒకవేళ స్పీకర్ అనర్హత వేటు వేస్తే, దానం తన ఎమ్మెల్యే పదవిని కోల్పోతారు. మరోవైపు స్పీకర్ నిర్ణయం తీసుకోకముందే.. దానం నాగేందర్ తన పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికలకు వెళ్తారనే ప్రచారం కూడా గట్టిగా సాగుతోంది. మొత్తానికి 30వ తేదీన జరిగే విచారణ తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులకు దారితీసేలా కనిపిస్తోంది.

# కరీంనగర్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

మొదటిపేజీ తరువాయి

సమావేశంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు పొన్నం ప్రభాకర్. ప్రజా పాలన ప్రభుత్వం లో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామాల వలె పట్టణాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక తో ముందుకు పోతున్నామని అన్నారు. ఇప్పటికే పట్టణాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని... రాష్ట్రంలో ఎక్కడికెళ్లినా ప్రజా పాలనపై ప్రజలు పాజిటివ్ గా ఉన్నారని.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లో వివరిస్తూ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని.. ఇప్పటి వరకు ప్రభుత్వం ఆర్టీసీకి 9 వేల కోట్లు చెల్లించిందని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్న బియ్యం పంపిణీ,నూతన రేషన్ కార్డులు పంపిణీ, రైతులకు రైతు భరోసా, రైతు రుణమాఫీ,ఉద్యోగాల నియామకాలు , సన్న వడ్లు బోనస్, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, నియోజకవర్గనికి 3, 500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు, లాంటి ఎన్నో పథకాలు అమలు చేస్తుందని అన్నారు. పోటీ చేసే ఆశావహులు వార్డుల్లో తిరుగుతూ బలోపేతం చేయాలని..టికెట్ ఎవరికి వచ్చినా..అందరూ కలిసి సమన్వయం చేసుకుంటూ గెలవాలని అన్నారు.రాజకీయాల్లో విశేష అనుభవం ఉన్న తుమ్మల నాగేశ్వరరావు కరీంనగర్ ఇంచార్జి గా ఉన్నారని..సెలెక్ట్ ఎలెక్ట్ ద్వారా మీకు మీరే వార్డుల్లో అభ్యర్థులను ఎంపిక చేసుకోవాలని అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కైవసం చేసుకునేలా కృషి చేయాలని పొన్నం ప్రభాకర్ అన్నారు .

# పేదల నోరు కొడుతున్న ప్రధాని మోడీ

మొదటిపేజీ తరువాయి

డుతున్నా రని అన్నారు. గరిబోళ్ళకోసం సోనియా గాంధీ అనంతపురం పర్యటనలో ఉన్నపుడు పనికి ఆహార పథకం తీసుకొచ్చారని చెప్పారు. అనంతరపురంలో అన్ని ఇళ్లకు తాళాలు ఉంటే...సోనియా గాంధీ మన్మోహన్ సింగ్ కు చెప్పి పనికి ఆహార పథకాన్ని మొదలు పెట్టారని చెప్పారు. గ్రామ జనం పటిష్టంగా ఉంటే గ్రామాలు సౌభాగ్యంగా ఉంటాయన్నారు. కానీ మోడీ, అదానీ, అంబానీల కోసం పనికి ఆహార పథకాన్ని తొలగించాలని చూస్తున్నారని విమర్శించారు. పనికి ఆహార పథకం కోసం సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పార్లమెంట్ లో పోరాటం చేస్తున్నారని చెప్పారు.

# బోధనలో నాణ్యత పెరగాలి

**- ప్రతి విద్యాసంస్థలో మెరుగైన బోధన**

**- విద్యాశాఖ పై ఉన్నతాధికారులతో సిఎస్ సమీక్ష**

**తెలంగాణ ముచ్చట్లు**

హైదరాబాద్,జనవరి28 :ప్రభుత్వ పాఠశాలలు, విద్యా సంస్థలలో బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వ విద్యాలయాల స్థాయి వరకు ప్రతి విద్యా సంస్థలోను మెరుగైన బోధన సాగాలని, విద్యా బోధనలలో నాణ్యత ప్రమాణాలు పెంచే దిశగా కార్యాచరణ రూపొందించుకోవాలని సి.ఎస్ ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు విద్యాశాఖ పై సంబంధిత ఉన్నతాధికారులతో బుధవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాఠశాల విద్య, ఉన్నత విద్య, డిజిటల్ విద్య, ఇంటర్మీడియట్, డిగ్రీ కాలేజీల్లో పనితీరు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం, తదితర అంశాలపై సమీక్ష చేశారు. ఉన్నత విద్యా సంస్థలు, కళాశాలలో, విశ్వవిద్యాలయాలలో బోధన చేసి రిటైర్డ్ అయిన మంచి అనుభవం కలిగిన ప్రోఫెసర్స్, లెక్చరర్స్, టీచర్స్ తో విద్యార్థులకు తరుచుగా మూఖాముఖి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు బోధన చేయిస్తే విద్యార్థులలో సృజనాత్మకత, మోటీవేషన్, మంచి ఆలోచనలు పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు. తద్వారా విద్యార్థుల భవిష్యత్ కు సంబంధించి ప్రణాళికలు ఏర్పరచుకొనే అవకాశం ఉంటుందని అన్నారు. అదే విధంగా కేజీబివి, వివిధ సంక్షేమ వసతి గృహాలలో ఒక వసతి గృహాన్ని ఎంపిక చేసుకొని అందులో సోలార్ మోడల్ తరహా కిచెన్, స్టోరేజ్ రూమ్స్, మౌలిక వసతులు, త్రాగునీరు, టాయిలెట్స్, విద్యుత్, ఇంటర్నెట్ అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసి దానిని ఒక మోడల్ హాస్టల్ గా రూపొందించాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. దానిని ఆదర్శంగా తీసుకోని భవిష్యత్ లో మిగితా వసతి గృహాలలో కూడా ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. కళాశాలల స్థాయిలో కెరీర్ గైడెన్స్ తరగతులు నిర్వహించాలన్నారు.

# ఎసిబికి చిక్కిన నార్నూర్ ఎ.ఇ. శ్రీకాంత్ డిస్మిస్

**- వినీతికి పాల్పడితే కటకటాలే...బ్లాక్ లిస్టులో వివరాలు**

**- హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డి. వి. పి. గౌతం**

**తెలంగాణ ముచ్చట్లు**

హైదరాబాద్, జనవరి 28 :విధి నిర్వహణలో అక్రమాలకు పాల్పడి, లంచం తీసుకుంటూ పట్టుబడిన ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల అవుట్ సోర్సింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గం శ్రీకాంత్ ను ఉద్యోగంలో నుంచి తొలగించామని హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వి.పి.గౌతం తెలిపారు. ఇతనిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతోపాటు, భవిష్యత్తులో ఎక్కడా ఉద్యోగం రాకుండా వివరాలను బ్లాక్ లిస్టులో పెడుతున్నట్లు ప్రకటించారు. శ్రీకాంత్ గత ఏడాది మే నెల నుంచి విధులను నిర్వహిస్తూ మంగళవారం నాడు నార్నూర్ లో ఇందిరమ్మ లబ్దిదారుల నుంచి లంచం డిమాండ్ చేసి, రెడ్ హ్యాండెడ్ గా దొరికారు. బిల్లుల విడుదల నిమిత్తం ఇండ్ల ఫోటోలు అప్ లోడ్ చేయడానికి అధికారులెవ్వరైనా నిరాకరిస్తే, ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా లబ్దిదారులే స్వయంగా పోటోలను అప్ లోడ్ చేసుకోవచ్చని ఎండి సూచించారు. లబ్దిదారులు తమ మొబైల్ ఫోన్ లో ఇందిరమ్మ ఇండ్ల యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలి. అందులో తమ ఫోన్ నెంబరుతో లబ్దిదారుగా లాగిన్ అయిన తరువాత డ్యాష్ బోర్డులో వారికి సంబంధించిన వివరాలన్నీ కనిపిస్తాయి. ఇంటికి సంబంధించి 'క్యాప్చర్ స్టేజ్ వైజ్ ఫోటో గ్రాఫ్స్' అని ఇంటి నిర్మాణపు దశలు ఉంటాయి. అందులో గ్రౌండింగ్, బేస్ మెంట్ , వాలింగ్, శ్లాబ్ లెయిడ్ , కంప్లీషన్ అని ఉంటాయి. వాటిలో ఏ దశ ఫోటోలు అప్ లోడ్ చేయాల్సి ఉంటుందో దానిపై క్లిక్ చేసి, ఆ దశకు తగినట్లుగా నిర్దేశించిన వివరాలను పొందుపరుస్తూ, ఇంటి ఫోటోలను తీసి లబ్దిదారులే స్వయంగా అప్ లోడ్ చేయవచ్చు.పేదలకు శాశ్వతమైన లబ్ది చేకూర్చే బృహత్తరమైన సంక్షేమ కార్యక్రమంలో అవినీతికి పాల్పడుతూ, లంచాలను డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఎండి గౌతం స్పష్టం చేశారు. అవినీతి కేసుల్లో ఇరుక్కున్న వారు జైలుకు వెళ్లడమే కాకుండా, తదుపరి వారికి ఎక్కడా ఉద్యోగాలు లభించవని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో వివిధ రకాల విధులు నిర్వహిస్తున్న రెగ్యులర్ సిబ్బంది అయినా, డిప్యూటేషన్ పై వచ్చిన వారైనా, అవుట్ సోర్సింగ్ సిబ్బంది అయినా ,అవినీతికి పాల్పడితే కేసులు ఎదుర్కోవాల్సిందే అని హెచ్చరించారు. ఈ అంశంలో ప్రజలకు ఏమైనా ఫిర్యాదులుంటే 1800 599 5991 కాల్ సెంటర్ కు ఫోన్ చేయాలని కోరారు.

# మున్సిపల్ ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం

మొదటిపేజీ తరువాయి

చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు.అభ్యర్థుల ఎంపికలో అందరినీ కలుపుకుని పోవడం వల్ల పార్టీలో అంతర్గత విభేధాలు రాకుండా ఉంటాయని, ఇది ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలను మెరుగుపరుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా పార్టీ మండల , పట్టణ స్థాయి నాయకులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని శాసనసభ్యులకు దిశానిర్దేశం చేశారు. అభ్యర్థుల ఎంపికకు సంబంధించి భట్టి విక్రమార్క కొన్ని కీలక మార్గదర్శకాలను విడుదల చేశారు. కేవలం రాజకీయ ప్రాధాన్యతలకు కాకుండా, క్షేత్రస్థాయిలో గెలిచే సామర్థ్యం ఉన్న అభ్యర్థులకే టికెట్లు కేటాయించాలని ఆదేశించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను నమ్మిన వారు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లే అభ్యర్థులపై దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న 'ఆరు గ్యారెంటీలు' , ఇతర అభివృద్ధి పనులను ఓటర్లకు వివరించి, వారి మద్దతు పొందే నాయకులను గుర్తించడం ఈ ఎన్నికల్లో అత్యంత కీలమని ఆయన పునరుద్ఘాటించారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం, నామినేషన్ల స్వీకరణ ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో అభ్యర్థుల ఖరారు పక్రియను వేగవంతం చేయాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 11న జరగనున్న పోలింగ్‌లో కాంగ్రెస్ అభ్యర్థులు మెజారిటీ స్థానాల్లో విజయం సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు , మున్సిపాలిటీ బాధ్యులు తదేక దృష్టితో పనిచేసి, ఫిబ్రవరి 13న వెలువడే ఫలితాల్లో పార్టీ జెండా ఎగిరేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ విజయాలను ఆయుధంగా మలచుకుని, ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వకుండా మున్సిపల్ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పార్టీ శ్రేణులను ఆయన ఉత్సాహపరిచారు. మున్సిపల్ ఎన్నికల్లోనూ మెజారిటీ స్థానాలు గెలిచి రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామన్నారు.. నగరాల్లో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తామని చెప్పారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రిన్సిపల్ ఎన్నికల్లో పొత్తుల అంశం పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ నిర్ణయం తీసుకుంటారని చెప్పారు భట్టి. తమ కేబినెట్ అంతా ఉమ్మడి కుటుంబంలా పనిచేస్తుంది.. రాష్ట్ర భవిష్యత్తే తమ లక్ష్యమని అన్నారు. ప్యూర్, క్యూర్, రేర్ సమగ్ర విధానంతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం 2047 విజన్ డాక్యుమెంట్ విడుదల చేశామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి దే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తనకు కొన్ని సూచనలు చేశారని చెప్పారు. మంత్రులు తెలియజేసిన సమస్యలను తాను ముఖ్యమంత్రికి వివరించానని చెప్పారు. ప్రజాభవన్లో మంత్రుల భేటీపై కొందరు పిచ్చి భ్రమల్లో ఉండి పిచ్చి రాతలు రాస్తున్నారని ఫైర్ అయ్యారు భట్టి. మంత్రులు డిప్యూటీ సీఎంను కలవకపోతే ఇంకెవరిని కలుస్తారని ప్రశ్నించారు భట్టి. సిఎం లేనప్పుడు ప్రధాన సమస్యలను చర్చించేందుకు తనతో కలిసినట్లు వెల్లడించారు. ప్రజాభవన్ లో మంత్రుల భేటీపై కొందరు పిచ్చి రాతలు రాస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ÷ర్ అయ్యా రు. సీఎం రేవంత్ దేశంలో లేనందున మున్సిపల్ ఎన్నికలపై తనకు కొన్ని సూచనలు చేశారని తెలిపారు. మంత్రులు వారి సమస్యలు తెలియజేశారని ఆ విషయాలను ముఖ్యమంత్రికి వివరించానని చెప్పారు. మంత్రులు డిప్యూటీ సీఎంను కలవకపోతే రాసే వారితో చూపించే వారితో కలుస్తారా? అని ప్రశ్నించారు. తమ క్యాబినెట్ ఉమ్మడి కుటుంబంలా పనిచేస్తోందని, అభివృద్ధి, సంక్షేమం రాష్ట్ర భవిష్యత్తు తమ అందరి ఆలోచన లక్ష్యం అని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో పొత్తులపై పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ నిర్ణయం తీసుకుంటారని.. బల్దియాల్లోనూ అత్యధిక స్థానాలు గెలుస్తా మని ధీమా వ్యక్తం చేశారు. 'మున్సిపల్ ఎన్నికల్లో ఏ విధంగా ముందుకు వెళ్లాలి అనే అంశాన్ని ప్రజాభవంలో చర్చించాం.నిజామాబాద్ పార్లమెంట్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కొన్నిచోట్ల సమస్య ఎదురైనందున అందుకు సంబంధించిన మంత్రులు నాతో సమావేశం అయ్యారు. ప్రజాధరణ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ద్వారా సేవ చేయాలని కోరుకునేవారు కొన్ని ప్రాంతాల్లో ఎక్కువమంది మున్సిప ల్ టికెట్లను ఆశిస్తారు అందులో తప్పులే దు. ఆ జిల్లా ఇన్చార్జి మంత్రులు స్థానిక శా సనసభ్యులు సమష్టిగా నిర్ణయం తీసుకొని గెలుపు అవకాశాలు ఉన్న వారికి టికెట్లు కేటాయిస్తరు. సింగరేణి టెండర్ల అంశంలో పూర్తి ఆధారాలతో స్పష్టత ఇచ్చాను. ఇంకా అందులోనే తిరుగుతాను అంటే వాళ్ల కర్మ. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో 90 శాతం అమలు చేశాం. రేర్, క్యూర్ ప్యూర్ సమగ్ర విధానంతో తెలంగాణ రాష్ట్ర అభి వృద్ధి కోసం గ్లోబల్ సమ్మిట్ లో 2047 విజన్ డాక్యుమెంట్ విడుదల చేశాం' అని తెలిపారు.

# దేశానికే రోల్‌మోడల్‌గా డిజాస్టర్ మేనేజిమెంట్

మొదటిపేజీ తరువాయి

రియల్‌టైమ్ మానిటరింగ్ సాధ్యమయ్యేలా విపత్తు ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, డ్రోన్లు, శాటిలైట్ ఆధారిత కమ్యూనికేషన్, ఆధునిక రెస్క్యూ పరికరాలు, అత్యాధునిక్గ ÷ర్ / సెర్చ్ ఆపరేషన్ల సాంకేతికతను రెవెన్యూ?విపత్తు నిర్వహణ విభాగాలకు అందుబాటులోకి తెస్తామని మంత్రి వెల్లడించారు. విపత్తు విభాగంలో పనిచేసేవారికి శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర స్థాయిలో డిజాస్టర్ మేనేజిమెంట్ ఆధ్వర్యంలో అత్యుత్తమ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే వాతావరణ పరిస్థితులు క్షేత్రస్థాయి వరకు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసేలా ఆయా స్థానిక పరిస్థితులను బట్టి మండల స్థాయి వరకు అడ్వాన్స్డ్ వెదర్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. భారీ వర్షాలు వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుకున్నవారిని రక్షించడానికి ఎయిర్‌లిఫ్ట్ మెకానిజం తయారు చేసుకోవాలని ప్రమాదాల్లో చిక్కుకున్న వారిని తరలించడానికి 70 నుంచి 80 కిలోల బరువును ఎత్తే డ్రోన్లను కొనుగోలు చేయాలని సూచించారు. ఎయిర్ లిఫ్ట్ వ్యవస్థ సరిగాలేకపోవడం వల్ల 2024 సంవత్సరంలో నా పాలేరు నియోజవకర్గంలో వాగుల్లో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేక పోయానని ఈ సందర్భంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి రాష్ట్రంలో ఏ మారుమూల ప్రాంతంలోనైనా మాట్లాడడానికి వీలుగా సిమ్ ఆధారిత విహెచ్ ఎఫ్ రేడియో సిస్టమ్స్ అందుబాటులోకి తేవాలని సూచించారు. ఇప్పటికే ఈ వ్యవస్థ అందుబాటు లో ఉంది. వ్యవస్టను క్షేత్రస్థాయి వరకు తీసుకువెళ్లాలని సూచించారు.

# జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలి

మొదటిపేజీ తరువాయి

కొంగు బంగారంమైన సమక్క సారలమ్మ జాతర కు భక్తుల రాక విపరీతంగా పెరిగిపోయిందని అన్నారు. ములుగు జిల్లాలో నిర్వహించే జాతర లో ప్రస్తుత సంవత్సరం అనేక మార్పులు చేసినప్పటికీ ఎక్కడ కూడా ఆదివాసుల అస్థిత్వం, ఆత్మగౌరవం, పూజ విధానం లో మార్పు లేకుండా ఏర్పాట్లు చేశామని అన్నారు. జాతరకు పెద్ద ఎత్తున వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా రోడ్డు విస్తరణ, మెరుగైన పారిశుధ్య చర్యలు, విద్యుత్ దీపాలంకరణ, క్యూ లైన్ సౌకర్యాలు మెరుగయ్యాయని అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతర తీసుకొచ్చే విధానం పూజ వ్యవహారాలలో ఎటువంటి మార్పు రాలేదని అన్నారు. 4 రోజులు జరిగే సమక్క సారలమ్మ జాతరకు ప్రస్తుత సంవత్సరం 40 రోజుల సరిపడా ఏర్పాట్లు చేశామని అన్నారు. భక్తులకు అవసరమైన టాయిలెట్స్, త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణకు అదనపు కార్మికులను ముందుగానే జాతర స్థలం వద్ద సిద్ధం చేశామని అన్నారు. సమక్క సారలమ్మ జాతరకు ఇప్పటి వరకు 20 లక్షల భక్తులు వచ్చారని అంచనా వేశామని అన్నారు. మక్క సారలమ్మ జాతర కవర్ చేసే అదృష్టం పాత్రికేయులకు కలిగిందని, జాతర యొక్క ఔన్నత్యం గొప్పతనాన్ని బయట ప్రపంచానికి మీడియా చాటి చెప్పాలని మంత్రి తెలిపారు. రాబోయే సమ్మక్క సారలమ్మ జాతర సమయానికి మీడియా కు సైతం పెద్ద హాల్, మెరుగైన వసతులు కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు డి. ఎస్. జగన్, ఉప సంచాలకులు వెంకటేశ్వర్లు, వెంకట సురేష్ సంబంధించిన పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం భక్తులకు ఇబ్బంది రావద్దు

మొదటిపేజీ తరువాయి

నుండి హై ఫ్రీక్వెన్సీ వాకీటాకీతో మేడారంలో ట్రాఫిక్ విధులను పర్యవేక్షిస్తున్న సిబ్బందితో మంత్రి మాట్లాడారు. తొలిరోజు కావడంతో భక్తుల సంఖ్య , సారలమ్మ వార్ల రాక ఏర్పాట్లు, సౌకర్యాల కల్పన, జాతరలో నెలకొన్న పరిస్థితులు గురించి మంత్రిగారు ఆరాతీశారు. ప్రజాప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా పోలీసు వ్యవస్థ పటిష్టంగా పనిచేస్తూ, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని, భక్తుల సౌకర్యార్థం తాగునీరు, రవాణా సౌకర్యాలు ఎప్పటికప్పుడు పరీక్షించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.

# మేడారంలో ఫస్ట్ రెస్పాండర్ 108 బైక్ అంబులెన్స్‌లు

మొదటిపేజీ తరువాయి

ప్రాంతాల్లోనూ వేగంగా చేరుకుని వైద్య సహాయం అందించేందుకు వీలుగా ఈ బైక్ అంబులెన్స్‌లను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ మొబైల్ 108 సేవల ద్వారా జ్వరం, తలనొప్పి, వాంతులు, అలసట వంటి స్వల్ప ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న భక్తులకు తక్షణ ఫస్ట్ ఎయిడ్‌తో పాటు అవసరమైన ప్రాథమిక మందులు అందిస్తున్నారు.అలాగే, పరిస్థితి విషమంగా ఉన్న సందర్భాల్లో భక్తులను వెంటనే సమీప ఆసుపత్రులకు తరలించే ఏర్పాట్లు కూడా చేసినట్లు తెలిపారు. జాతర కాలమంతా ఈ సేవలు నిరంతరంగా అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు. భక్తుల భద్రత, ఆరోగ్య పరిరక్షణెలి లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పగడ్బందీ చర్యలు చేపట్టింది.

# మహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాదం

మొదటిపేజీ తరువాయి

నియోజకవర్గం నుంచి బలమైన బేస్ ఉన్న అజిత్ పవార్.. శరద్ పవార్ అన్నయ్య కుమారుడు. రాజకీయంగా చాలా శక్తిమంతమైన వ్యక్తిగా ఎదిగారు. ఆయన మరణంతో మహారాష్ట్ర రాజకీయాల్లో భారీ లోటు ఏర్పడిందని పలువురు రాజకీయ ప్రముఖులు చెబుతున్నారు. పవార్ మృతితో మహాయుతి కూటమి, బారామతి ప్రాంతీయ రాజకీయాలపై తీవ్ర ప్రభావం పడనుంది.

# వికసిత్ భారత్ వైపు దేశం పయనిస్తోంది

మొదటిపేజీ తరువాయి

పన్ను లేకుండా చేశాం. స్మార్ట్‌ఫోన్ల ఎగుమతుల్లోనూ భారత్ దూసుకెళ్తోంది. భారత్ పవర్ టెక్నాలజీ హబ్‌గా రూపొందుతోంది. గ్రీన్ ఎనర్జీ రంగంలో భారత్‌ను పవర్ హౌస్‌గా తయారు చేస్తున్నాం. భవిష్యత్‌లో 100 గిగావాట్ల న్యూక్లియర్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యం. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి చర్యలు. వికసిత్ భారత్‌లో రైతుకు అధిక ప్రాధాన్యత ఉంటుందని రాష్ట్రపతి స్పష్టం చేశారు. గ్రామీణ ఉపాధి కల్పన కోసం జీ రామ్ జీ చట్టం తీసుకొచ్చాం. దేశాభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర కల్పించాం. ఆపరేషన్ సిందూర్.. మన సైనికుల సత్తా చాటింది. భారత్‌పై దాడిచేస్తే ఏం జరుగుతుందో ప్రపంచం చూసింది. రక్షణరంగ ఉత్పత్తుల ఎగుమతి రికార్డు స్థాయిలో పెరిగింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్ డిఫెన్స్ ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది. నానో చిప్‌ల తయారీపైనా భారత్ దృష్టి సారించింది. మైక్రో చిప్‌ల తయారీలో స్వయంసమృద్ధి సాధించాలి. ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో 15లక్షల ఉద్యోగాలు సృష్టించగలిగాం. ముద్ర యోజన ద్వారా చిరువ్యాపారులకు భారీగా రుణాలు అందించాం. వంటి ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాల్ని రాష్ట్రపతి తన ప్రసంగంలో వెల్లడించారు. పీఎం విశ్వకర్మ యోజనతో 20లక్షల మందికి శిక్షణ ఇస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు. ఎన్డీఏ పదేళ్ల పాలనలో 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి కల్పించినట్లు తెలిపారు. 100 కోట్లకు పైగా గ్యాస్ కనెక్షన్లు అందించామని.. ఆయుష్మాన్ భారత్ ద్వారా కోట్ల మందికి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. వికసిత్ భారత్‌లో రైతులకు ప్రథమ ప్రాధాన్యం ఇచ్చామన్నారు. వ్యవసాయ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నట్లు పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ సాధన కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్రపతి పేర్కొన్నారు. భవిష్యత్తును దృష్టిలోపెట్టుకొని దేశం సంస్కరణల పథంలో దూసుకెళ్తోందన్నారు. పీఎల్ఐ పథకం కింద పారిశ్రామికోత్పత్తిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో గణనీయమైన ప్రగతి సాధించామన్నారు. సముద్ర వ్యాపారాన్ని మరింత పెంచేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు వెల్లడించారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక


## నిత్యజీవితములోని బోధనలో

# సమాచార భావ ప్రసార సాంకేతికతను జోడించండి

### -చైతన్యజైని జిల్లా విద్యాశాఖ అధికారి ఖమ్మం



ఖమ్మం బ్యూరో, జనవరి 28(తెలంగాణ ముచ్చట్లు) : పీఎం శ్రీ పాఠశాలల్లో పనిచేసే ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులకు ఐసిటి అంశాల పైన రెండు రోజుల శిక్షణా తరగతులు జిల్లా విద్యా శిక్షణ సంస్థ మరియు సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ప్రారంభమైనాయి ఈ కార్యక్రమానికి కోర్స్ డైరెక్టర్గా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని, ముఖ్యఅతిథిగా హాజరైశిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ కంటెంట్, పెడగాజి, అసెస్మెంట్ మరియు కమ్యూనికేషన్ అంశాలలో కూడా ఐసిటి వినియోగాన్ని పెంచడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ తద్వారా మెరుగైన అభ్యసన ఫలితాలను సాధించవచ్చని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ రెండు రోజులలో గూగుల్ అంశాల పైన అనగా గూగుల్ ఫామ్స్, గూగుల్ షీట్లు, గూగుల్ డాక్యుమెంట్లు, గూగుల్ స్లైడ్ లను ఎలా రూపొందించాలి, వాటిని ఎలా వినియోగించుకోవాలి, వాటి అవసరం ఏమిటి, వాటి ద్వారా పిల్లలకు మెరుగైన బోధన అభ్యసన ప్రక్రియలను ఏ విధంగా జరపవచ్చో తదితర అంశాల పైన ఇంటర్ ఆక్టివ్ గా వివరిస్తూ మరియు వచ్చిన ఉపాధ్యాయులతో అన్ని శిక్షణ అంశాలను సాధన చేయించడం జరుగుతుంది అని ఈ శిక్షణ చాలా ఉపయోగకరం సరస్వతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూసుమంచి, ఖమ్మం, కరోనా సమయంలో మరియు కరోనా అనంతరం జరిగిన మార్పుల నేపథ్యంలో విద్యాబోధనలో సాంకేతిక వినియోగం చాలా పెరిగింది. నిరంతరం పై అధికారుల నుండి గూగుల్ ఫార్మ్, షీట్లు, డాక్యుమెంట్లను పంపిస్తే వాటిని నింపడం వరకే చేస్తున్నాము కానీ వాటిని ఎలా తయారు చేసుకోవాలి? ఎలా వినియోగించుకోవాలి వాటి వలన మా విద్యార్థులకు ఏమి ఉపయోగం జరుగుతుందో ఈ శిక్షణ కార్యక్రమంలో స్పష్టంగా తెలుసుకున్నాం దీనివల్ల మా విద్యార్థులకు మేలు జరుగుతుంది.మొత్తం ఖమ్మం జిల్లాలోని 28 పీఎంశ్రీ పాఠశాలల్లోని 508 ఉపాధ్యాయులకు రెండు విడుతలగా సాంకేతిక వినియోగము, ఐసిటి అంశాల పైన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. పీఎం శ్రీ పాఠశాలలుగా ఎంపికైన ఉన్నత పాఠశాలలో సాంకేతిక వినియోగం విస్తృతంగా పెరిగింది .దీని నేపథ్యంలో ప్రతి పాఠశాలకు ఒక లాప్టాప్ ను మరియు ఉపాధ్యాయులకు ట్యాబ్ లను అందజేశారు. ఈ ట్యాబ్లను ఉపయోగిస్తూ, సాంకేతిక అంశాల పైన విద్యార్థులకు నాణ్యమైన బోధన ఏ విధంగా అందించవచ్చు అనేది ఈ శిక్షణలో తెలియజేయడం జరుగుతుందని కోర్సు కోఆర్డినేటర్ గా ఉన్న జిల్లా ఏమో పెసర ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు

# ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా & ఆర్డర్






ఖమ్మం బ్యూరో, జనవరి 28(తెలంగాణ ముచ్చట్లు) :ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ ను అడిషనల్ డీసీపీ లా & ఆర్డర్ ప్రసాద్ రావు సందర్శించారు. బుధవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న అడిషనల్ డీసీపీ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, విచారణ నివేదికలు,. సీసీటీఎన్స్ అప్లోడ్, జనరల్ డైరీ రికార్డులను, సీజ్ చేసిన వాహనాలు, పరిసరాలను పరిశీలించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రౌడీషీటర్లు, హిస్టరీ దృష్టి పెట్టాలని అన్నారు. గ్రామాలలో క్షేత్రస్థాయిలో అవగాహన ఉండాలని సెక్టర్ పోలీస్ ఆఫీసర్లకు సూచించారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలలో అవగాహన పెంపొందించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, పెండింగ్ కేసులు పరిశీలించారు. విధిగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. పాత నేరస్థుల కదలికలను నిఘా పెట్టాలన్నారు.

# గీత కార్మికుల ఉపాధిపై దాడి.. గౌడ సంఘం ఆగ్రహం

### - ఈత చెట్లు తొలగింపు ..కలెక్టర్కు ఫిర్యాదు..!

ఖమ్మం బ్యూరో,జనవరి 28,(తెలంగాణ ముచ్చట్లు) :తెలంగాణ ప్రభుత్వం గీత కార్మికుల ఉపాధిని కాపాడాలని ఈత చెట్ల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్న తరుణంలోనే, దమ్మాయిగూడెం గ్రామంలో గీత కార్మికుల జీవనాధారమైన ఈత చెట్లను జేసీబీతో పీకివేసిన ఘటన తీవ్ర సంచలనం రేపింది. తిరుమలాయపాలెం మండల పరిధిలోని దమ్మాయిగూడెం గ్రామంలో సుమారు 50 ఈత చెట్లను నిర్ధాక్షణంగా తొలగించడంపై మండల గౌడ సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ.. మండల గౌడ సంఘం అధ్యక్షుడు బోడపట్ల సతీష్ బుధవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ దురిశెట్టి అనుదీప్?కు ఫిర్యాదు చేశారు. సుమారు ఎనిమిది సంవత్సరాల క్రితం దమ్మాయిగూడెం గ్రామ గౌడ సంఘం సభ్యులు తమ జీవనోపాధి కోసం గ్రామంలోని చెరువు కట్టపై వందల సంఖ్యలో ఈత మొక్కలను నాటగా, గ్రామ కాంగ్రెస్ నాయకుడు ఉన్నాం రాజశేఖర్ సూచనల మేరకు పంచాయతీ కార్యదర్శి రమేష్ జేసీబీ సహాయంతో ఈత చెట్లను తొలగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ చర్య గీత కార్మికుల ఉపాధిని పూర్తిగా దెబ్బతీయడమే కాకుండా వారి మనోభావాలను తీవ్రంగా గాయపరిచిందని గౌడ సంఘం నాయకులు ఆరోపించారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో పెరిగిన ఈత చెట్లను తొలగించడం అనేది ప్రభుత్వ విధానాలకే సవాల్ విసిరిన చర్యగా వారు పేర్కొన్నారు.తక్షణమే ఈత చెట్లను తొలగించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు




తీసుకోవాలని, అలాగే తొలగించిన చెట్ల స్థానంలో గ్రామపంచాయతీ నిధులతో కొత్త ఈత మొక్కలను నాటించాలని కలెక్టర్?ను వారు కోరారు. ఈ సందర్భంగా ఖమ్మం గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ శరత్, తోడేటి దుర్గాప్రసాద్ గౌడ్, కుక్కల నాగేశ్వరరావు గౌడ్, తిరుమలాయపాలెం మండల గౌడ సంఘం అధ్యక్షుడు బోడపట్ల సతీష్, మల్లం సతీష్ గౌడ్, గౌని ఉదయ్ గౌడ్, బోడపట్ల నాగేశ్వరావు గౌడ్, బోడబట్ల బద్రి గౌడ్, ఖమ్మం జిల్లా వైస్?అధ్యక్షురాలు వట్టికూటి ఉమాదేవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# "నా భూమి కబ్జా చేశారు.. న్యాయం అడిగితే అవమానం"

# గిరిజన మహిళ ఆవేదన

- న్యాయం చేయకుండా తాహసిల్దార్ అవమానించాడు..గిరిజన మహిళ ఆరోపణలు..!
- సంవత్సరాలుగా తాహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ఫలితం శూన్యం..
- రెవెన్యూ మంత్రి ఇలాకాలోనే గిరిజన మహిళకు న్యాయం జరగలేదన్న ఆరోపణ..!

ఖమ్మం బ్యూరో, జనవరి 28(తెలంగాణ ముచ్చట్లు) : మా తల్లిదండ్రులు కష్టపడి కొనుగోలు చేసిన వ్యవసాయ భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకున్నారని, తమకు న్యాయం చేయాల్సిన తాహసిల్దార్ తనను అవమానించారని గిరిజన మహిళ మాలోత్ బికినీ ఆరోపించింది. బాలాజీ నగర్ తండా గ్రామపంచాయతీ, ఏదుల చెరువు రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్లు 113/ఇ/ఆలో సుమారు 5 ఎకరాలు 8 కుంటల భూమి తమ కుటుంబానికి చెందిందని ఆమె తెలిపింది. ఆ భూమిని ఆమె తల్లిదండ్రులు భూక్య రూప్లీ, లోకియా కాయ కష్టంతో కొనుగోలు చేసి వ్యవసాయం చేస్తూ ఐదుగురు ఆడ పిల్లలను పెంచారని పేర్కొంది. తల్లి రూప్లీ అనారోగ్య కారణంగా వైద్య ఖర్చుల కోసం రెండు ఎకరాల భూమిని అదే తండాకు చెందిన భూక్య వెంకన్నకు విక్రయించామని, మిగిలిన మూడు ఎకరాలు 8 కుంటల భూమిని గ్రామానికి చెందిన మూడు లింగయ్య, భూక్య కౌసల్య, భూక్య వెంకన్నలు కలిసి సాదా బైనామాల ద్వారా తమ పేర్లపై పట్టాలు చేయించుకుని ఆక్రమించుకున్నారని ఆవె ఆరోపించింది.ఈ విషయమై గత కొన్ని సంవత్సరాలుగా తాహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోలేదని, భూమి సర్వే చేయించేందుకు చలానా కట్టినా ఇప్పటివరకు సర్వేయర్ను పంపించలేదని ఆరోపించింది.ప్రస్తుతం విధుల్లో ఉన్న తాహసిల్దార్ తనను గిరిజన మహిళగా



చూడకుండా కార్యాలయంలో అవమానించారని, ఇకపై కార్యాలయానికి రావద్దంటూ హెచ్చరించారని ఆమె ఆరోపణలు చేసింది.ఈవ్యవహారంలో న్యాయం జరగకపోవడంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు తెలిపింది.రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇలాకాలోనే ఈ విధమైన నిర్లక్ష్యం జరుగుతుండటం బాధాకరమని,సంబంధిత తాహసిల్దార్ అసమర్థతవల్లే తన భూమికి న్యాయం జరగడం లేదని ఆమె విలేకరులముందు ఆరోపిం చింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందిం చి భూమిని సర్వే చేయించి, ఆక్రమణలో ఉన్న భూమికి హద్దులునిర్ధారించాలనిబాధితురాలు కోరింది.

## సర్పంచ్ గూడూరు ఉపేందర్ నేతృత్వంలో

# అంగన్వాడిలో అన్నప్రసన్న కార్యక్రమం




ఖమ్మం బ్యూరో, జనవరి 28, (తెలంగాణ ముచ్చట్లు) : కాకరవాయి గ్రామ అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రసన్న కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గూడూరు ఉపేందర్ పద్మ దంపతుల నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కీలక పాత్ర పోషించి కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ గూడూరు ఉపేందర్ మాట్లాడుతూ..గ్రామంలోని చిన్నారులకు సరైన పోషకాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు పునాది వేయాలనే లక్ష్యంతో అంగన్వాడి కేంద్రాలు పనిచేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మాతృ,శిశు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్లు కొంగర భద్రావతి,నాగమల్లేశ్వరి, దాసరి పద్మ, పి. కవిత సమన్వయంతో నిర్వహించారు. ఈ సందర్భంగా భూక్య వినయ్ సితార దంపతుల కుమార్తె చిన్నారి జశ్విత శ్రీకి, కొమ్ము గణేష్ సింధు దంపతుల కుమార్తె చిన్నారి రిత్వికకు అన్నప్రసన్న కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గుండా ఆంజనేయులు విజయ,కొంగర వీరాంజనేయులు తదితరులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

# నకిలీ పాస్ బుక్.. కంప్యూటర్ ఆపరేటర్ అరెస్ట్

ఆసిఫాబాద్ జనవరి 28 : రైతులకు పట్టాలు ఇప్పిస్తానని నమ్మించి రూ.20 లక్షలు వసూలు చేసిన కేసులో పెంచికల్ పేట్ తహసీల్దార్ ఆఫీస్ కంప్యూటర్ ఆపరేటర్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్ ఐ అనిల్ తెలిపిన వివరాల ప్రకారం. మంచిర్యాల జిల్లా తాండూరుకి చెందిన పెద్దింటి రాకేశ్ పెంచికల్ పేట్ తహసీల్దార్ ఆఫీసులో కంప్యూటర్ ఆపరేటర్ మండలంలోని రైతుల అవసరాలు, పాస్ పుస్తకాల సమస్యను ఆసరాగా చేసుకున్నాడు. డబ్బులు ఖర్చు అవుతాయని చెప్పి 38 మంది రైతుల నుంచి రూ.20లక్షలు వసూలు చేశాడు.

# కాకరవాయిలో కీర్తిశేషులు కొత్తపెల్లి సైదులు వర్ధంతి ఘన నివాళులు

## - విగ్రహావిష్కరణలో పాల్గొన్న శ్వేతా ఐలమ్మ




ఖమ్మం బ్యూరో, జనవరి 28, (తెలంగాణ ముచ్చట్లు) : కాకరవాయి గ్రామంలో అందరికీ సుపరిచితుడిగా, అభిమానంతో గుర్తుండిపోయిన వ్యక్తి కీర్తిశేషులు కొత్తపెల్లి సైదులు వర్ధంతి సందర్భంగా బుధవారం గ్రామంలో ఘనంగా నివాళులర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సైదులు స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్వేత ఐలమ్మ హాజరై సైదులు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే కాంగ్రెస్ నాయకులు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి సైదులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు..డాక్టర్ కొత్తపల్లి రాములు, మండల స్థాయి నాయకులు గుండాల లింగయ్య, వార్డు సభ్యులు కొత్తపెల్లి వసంత రవి, కొత్తపెల్లి ఉష రవి, కొత్తపెల్లి మల్లయ్య, కొత్తపెల్లి చిన్న నాగన్నతో పాటు గ్రామ పెద్దలు, స్నేహితులు, బంధువులు పాల్గొన్నారు. వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కొత్తపెల్లి సైదులు విగ్రహావిష్కరణ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..సైదులు రాజకీయాలకు అతీతంగా, ప్రతి కుటుంబానికి దగ్గరగా ఉండే వ్యక్తిగా గుర్తుండిపోయారని తెలిపారు. కష్టం వచ్చినప్పుడు ముందుండి సహాయం చేసే మనసు, అందరితో కలిసిమెలిసి ఉండే స్వభావం ఆయన ప్రత్యేకత అని కొనియాడారు.గ్రామంలో చిన్నా,పెద్ద తేడా లేకుండా అందరితో ఆత్మీయంగా మెలిగిన సైదులు జ్ఞాపకాలు ఎప్పటికీ నిలిచిపోతాయని, ఆయన సేవాభావం యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని వక్తలు పేర్కొన్నారు.కార్యక్రమం ముగింపులో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో సైదులు గారి విగ్రహానికి పుష్పాంజలి అర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# పురపాలక ఎన్నికల ఇన్‌చార్జిగా గోలి రాజేశ్వరరావు నియామకం



ఎల్కతుర్తి. జనవరి 28 (తెలంగాణ ముచ్చట్లు) : హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇనగాల వెంకట్రాం రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 17, 19 కౌన్సిలర్ వార్డులకు ఎన్నికల ఇన్?చార్జిగా ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వరరావును నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం, రాబోయే పురపాలక ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలనే ఉద్దేశంతో ఈ నియామకం చేపట్టినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. గోలి రాజేశ్వరరావుకు పార్టీ కార్యకర్తలతో పాటు ప్రజల్లో ఉన్న అనుభవం, ఆదరణను దృష్టిలో ఉంచుకుని ఈ బాధ్యతను అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గోలి రాజేశ్వరరావు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతను అప్పగించినందుకు హుస్నాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు, కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఇనగాల వెంకట్రాం రెడ్డికి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, స్థానిక సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని గోలి రాజేశ్వరరావును అభినందించారు.

# పెబ్బేరు మున్సిపాలిటీలో బీఆర్ఎస్‌కు షాక్

## - కాంగ్రెస్‌లో చేరిన ముఖ్య నాయకులు



పెబ్బేరు,జనవరి28(తెలంగాణ ముచ్చట్లు): పెబ్బేరు మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ ప్రధాన నాయకులు బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శివసేన రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఎంపిటిసి, మాజీ కోఆప్షన్ సభ్యుడు, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్, మాజీ వార్డు సభ్యుడు ఐజాక్?తో పాటు బీఆర్?ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గంధం వెంకటయ్య, నరేందర్?లు కాంగ్రెస్ గూటికి చేరారు. ఈ సందర్భంగా తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి అవసరం ఉన్న సమయంలో చేరడం అభినందనీయమని పేర్కొన్నారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించేందుకు కొత్తగా చేరిన నాయకులు మనస్ఫూర్తిగా కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ.. గత బీఆర్?ఎస్ పాలనలో పదవుల్లో ఉన్నప్పటికీ తగిన మర్యాదలు లభించలేదని, ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రతి నిరుపేదకు చేరుతున్నాయని ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ బాటలో మౌలిక సదుపాయాల పరిష్కారానికి నెమలి అనిల్ ముందడుగు



మల్లాపూర్, జనవరి 28 (తెలంగాణ ముచ్చట్లు) :ఉప్పల్ నియోజకవర్గం నాచారం సర్కిల్ మల్లాపూర్ డివిజన్ పరిధి లోని భవానీ నగర్ కాలనీలో ఇటీవల నెమలి అనిల్ కుమార్ నిర్వహించిన బస్తీ బాట కార్యక్రమంలో గుర్తించిన డ్రైనేజ్, తాగునీటి సమస్యలపై పరిష్కారం దిశగా ఆయన చొరవ తీసుకున్నారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ వాటర్ వర్క్స్ డీజీఎం సతీష్, ఏఈ సిరాజుద్దీన్?లను కలిసి, స్థానికులు తనకు తెలియజేసిన సమస్యలతో పాటు గతంలో సమర్పించిన వినతిపత్రాలకు సంబంధించిన పెండింగ్ పనులపై విస్తృతంగా చర్చించారు. కాలనీలో నెలకొన్న డ్రైనేజ్ సమస్యలు, తాగునీటి సరఫరాలో అవకతవకల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల సమస్యలను పరిశీలించిన అధికారులు, భవానీ నగర్ కాలనీలో మౌలిక సదుపాయాల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపేలా అవసరమైన చర్యలు చేపడతామని నెమలి అనిల్ కుమార్?కు హామీ ఇచ్చారు. పెండింగ్?లో ఉన్న పనులను దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రటరీ వి. శ్రీనివాస్, సీనియర్ నాయకులు కె. రాజేష్, అన్వర్, కృష్ణ తదితరులు పాల్గొని నెమలి అనిల్ కుమార్ ప్రయత్నాలకు మద్దతు తెలిపారు. ప్రజల మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నెమలి అనిల్ కుమార్ నిరంతరం పోరాడుతున్నారని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

# కమల్ మిత్ర మోటార్స్ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవగాహన సదస్సు




సత్తుపల్లి, జనవరి 28 (తెలంగాణ ముచ్చట్లు): కమల్ మిత్ర మోటార్స్ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీపై అవగాహన సదస్సును బుధవారం సత్తుపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనం నడిపే ప్రతి వ్యక్తి తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనాలకు ఇన్సూరెన్స్ ఓన్ డ్యామేజ్, పర్సనల్ యాక్సిడెంటల్, థర్డ్ పార్టీ బీమా తప్పనిసరి అని వివరించారు. అలాగే రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరం గురించి విపులంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ఛేంజ్ మేళా, మెగా సర్వీస్ క్యాంప్‌ను కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అసిస్టెంట్ ఎంవీఐ రాజశేఖర్ రెడ్డి, సేల్స్ ఏఎస్?ఎం జి. కృష్ణ, సర్వీస్ ఏఎస్?ఎం ఎల్.వి. బాలాజీ, జీఎం జగదీష్, సర్వీస్ జీఎం పవన్ పాల్గొన్నారు. అలాగే ముస్తాక్, మధు సాగర్, సీనియర్ మెకానికులు హాజరయ్యారు. కమల్ మిత్ర మోటార్స్ యాజమాన్యం తరపున ఎండీ రెహ్మద్ పాషా, ఆబీద్ పర్వీన్, షాకీర్, వాహిద్ నవీన్, చందు, సన్నీ, వలి, మిద్దె శీను, సాయి, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు. ఈ రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం ఈ నెల 29వ తేదీ గురువారం నిర్వహించబడుతుందని ఎండీ రెహ్మద్ పాషా తెలిపారు.

# కుషాయిగూడలో ఇందిరమ్మ కాంటీన్ పరిశీలన

## - నాణ్యమైన భోజనం అందించడంలో లోపాలు ఉండకూడదు: బొంతు శ్రీదేవి







కుషాయిగూడ, జనవరి 28 (తెలంగాణ ముచ్చట్లు): ఉప్పల్ నియోజకవర్గం కాప్రా సర్కిల్ కుషాయిగూడ కోర్టు సమీపంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కాంటీన్?ను జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కాంటీన్?లో అందిస్తున్న ఆహార నాణ్యత, శుభ్రత, వసతుల నిర్వహణ తీరును ఆమె సమీక్షించారు. ప్రజలకు నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం చౌక ధరలో అందించడమే ఇందిరమ్మ కాంటీన్ ముఖ్య లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం తలెత్తకూడదని, కాంటీన్ నిర్వహణలో అన్ని ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పేదలు, కూలీలు, ప్రయాణికులు ఈ సదుపాయాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సంక్షేమ పథకం ద్వారా ప్రజలకు మేలు చేకూరాలని, ఇందిరమ్మ కాంటీన్ సేవలు మరింత మెరుగుపడేలా కృషి చేస్తామని ఆమె తెలిపారు.

# నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి కాలనీల్లో కార్పొరేటర్ పర్యటన



నాచారం, జనవరి 28 (తెలంగాణ ముచ్చట్లు): ఉప్పల్ నియోజకవర్గం నాచారం సర్కిల్ పరిధిలోని మీర్పేట్ హెచ్?బి కాలనీ డివిజన్?లో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనుల కోసం కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ మున్సిపల్ అధికారులతో కలిసి పలు కాలనీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీల్లో నెలకొన్న రోడ్ల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, అవసరమైన చోట్ల వెంటనే అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, ఏఈ స్పందన, వర్క్ ఇన్స్పెక్టర్ చారి పాల్గొన్నారు. అలాగే కాలనీ నాయకులు నరసింహా, ప్రసాద్ శేఖర్ గౌడ్?తో పాటు స్థానికులు పాల్గొని తమ సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. కార్పొరేటర్ ప్రభుదాస్ మాట్లాడుతూ, కాలనీల సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. త్వరలోనే సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించి ప్రజల ఇబ్బందులు తొలగిస్తామని హామీ ఇచ్చారు.

# మనిగిల్ల గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



పెద్దమందడి,జనవరి28(తెలంగాణ ముచ్చట్లు): పెద్దమందడి మండలం మణిగిల్ల గ్రామంలో లబ్ధిదారులకు గ్రామ కంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి శివ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు మనిగిల్ల గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈ. పద్మమ్మ (భర్త: ఈ. జగదీశ్వర్ రెడ్డి)కు రూ. 22,000 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. పేద ప్రజలకు ప్రభుత్వ సహాయ పథకాలు నేరుగా అందేలా కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని నాయకులు తెలిపారు. మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# సరస్వతీ నగర్‌లో వాకింగ్ ట్రాక్ ప్రారంభం

## - 20 లక్షల వ్యయంతో ప్రజలకు ఆరోగ్య సౌకర్యం



నాచారం, జనవరి 28 (తెలంగాణ ముచ్చట్లు): ఉప్పల్ నియోజకవర్గం నాచారం సర్కిల్ సరస్వతీ నగర్ కాలనీలో ఖాళీ స్థలాన్ని సద్వినియోగం చేసుకుంటూ వాకర్స్ కోసం వాకింగ్ ట్రాక్‌తో పాటు స్టోర్ రూమ్‌ను సుమారు రూ.20 లక్షల వ్యయంతో నిర్మించారు. పనులు పూర్తికావడంతో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్?తో కలిసి ఈ సౌకర్యాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, స్థానికుల కోరిక మేరకు త్వరలోనే ఇక్కడ ఓపెన్ జిమ్?ను కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ వాకింగ్ ట్రాక్ ద్వారా కాలనీవాసులు ఆరోగ్యంగా జీవించేందుకు మంచి అవకాశం కల్పించినట్లవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ ఉమామహేశ్వరి, ఏఈ సూరజ్, వర్క్ ఇన్స్పెక్టర్?తో పాటు బీఆర్?ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బాపూజీ నగర్ మరియు సరస్వతీ నగర్ కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెల్టూర్‌లో లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



పెద్దమందడి,జనవరి27(తెలంగాణ ముచ్చట్లు): పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి వడ్డే శేఖర్ ఆధ్వర్యంలో బత్తుల అరుణ, మణిగిల్ల బాలకృష్ణ, విద్యాసాగర్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వడ్డే శేఖర్ మాట్లాడుతూ..అనారోగ్యం, ప్రమాదాలు, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ గొప్ప భరోసాగా నిలుస్తోందని తెలిపారు. ఎమ్మెల్యే మేఘా రెడ్డి సూచనలతో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేస్తోందన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని, సీఎం రిలీఫ్ ఫండ్ వంటి పథకాల ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలకు తక్షణ ఆర్థిక సాయం అందిస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్, మాజీ అధ్యక్షులు బాబు రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మల్లికార్జున్, వార్డు సభ్యులు నాగభూషణ్, నాగరాజు గౌడ్, మద్దూరు స్వాతి నరసింహ, సీనియర్ నాయకులు డీలర్ విజయ్ కుమార్, జగతి రెడ్డి, మహేష్ రెడ్డి, అనంతరెడ్డి, చందు రెడ్డి, కొండన్న , మిల్లర్ రాజు, గుండెల ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో బీసీ రాజ్యాధికారమే లక్ష్యం

## - టీఆర్పీ వనపర్తి జిల్లా అధ్యక్షుడు దాడే విజయ్ యాదవ్



వనపర్తి,జనవరి28(తెలంగాణ ముచ్చట్లు): వనపర్తి జిల్లా అమరచింత మండల మున్సిపాలిటీ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ప్రతి వార్డులో బీసీలు పోటీ చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షుడు దాడే విజయ్ యాదవ్ పిలుపునిచ్చారు. పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు బీసీ రాజ్యాధికార సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్క బీసీ ఐక్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా పామిరెడ్డి పల్లి వార్డులను సందర్శించిన దాడే విజయ్ యాదవ్ మాట్లాడుతూ.. బీసీలు ఉచిత భావంతో ముందుకు వచ్చి తెలంగాణ రాజ్యాధికార పార్టీకి అండగా నిలవాలని, మున్సిపాలిటీలో బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడమే పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో బీసీల గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షుడు డి. విజయ్ యాదవ్?తో పాటు మణికంఠ, సంపత్, సందీప్, శివకుమార్, అశోక్ రెడ్డి, అనిల్ రెడ్డి, ఏకాంబరు, చరణ్ కుమార్, హనుమంతు, నరసింహారెడ్డి, బీసీ రెడ్డి, భాస్కర్, మాధవరెడ్డి, రాజు, చందు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని మతాలకు ఆరాధ్య దైవంగా నిలిచిన తాజుద్దీన్ బాబా

**- ఖని తాజ్ ద్దీన్ దర్బారులో "కూల్" పుణ్యవచన కార్యక్రమం**

**- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

కోల్ సిటి (గోదావరిఖని), (తెలంగాణ ముచ్చట్లు)జనవరి 28 : అన్ని మతాల వారికి ఆరాధ్య దైవంగా నిలిచిన హాజ్రత్ తాజుద్దీన్ బాబా మార్గదర్శకత్వంలో ప్రతి ఒక్కరు నడవాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖని కాకతీయ నగర్ లోని హజ్రత్ తాజుద్దీన్ బాబా దర్బారులో బాబా జన్మదిన వేడుకల సందర్భంగా బుధవారం "కూల్" పుణ్యవచన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దర్బార్ నిర్వహకులు నారాదాసు సతీష్ రావు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో దర్బారులో ఖురాన్ పఠించగా, భగవద్గీత పారాయణం చేశారు. అనంతరం భజన పరులచే భజన కార్యక్రమం నిర్వహిం చారు.

# చీకరు చెట్టు తాండ బుక్ కీపర్ గా మోతి బాయి ని కొనసాగించాలి

## - మహిళా సంఘాల ఏకగ్రీవ తీర్మానంతో కలెక్టర్ కు వినతి పత్రం



పెద్దమందడి,జనవరి28(తెలంగాణ ముచ్చట్లు): పెద్దమందడి మండలం చీకరు చెట్టు తాండ గ్రామంలోని మహిళా సంఘాలు వీఓఏ (బుక్ కీపర్) పదవిని గతంలో సమర్థవంతంగా, నిజాయితీగా విధులు నిర్వహించిన మోతి బాయి కే తిరిగి అప్పగించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశాయి. మోతి బాయి తన విధి కాలంలో మహిళా సంఘాల లెక్కలు, పొదుపు ఖాతాలు, రికార్డుల నిర్వహణలో పూర్తి పారదర్శకతతో పనిచేసి గ్రామ మహిళల విశ్వాసాన్ని సంపాదించారని మహిళా సంఘాల సభ్యులు తెలిపారు. ఆమె సేవల వల్ల మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం అయ్యాయని, ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలయ్యాయని తీర్మానంలో స్పష్టం చేశారు. అయితే 2025 డిసెంబర్?లో జరిగిన స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలైన అనంతరం, ఆమె గత సేవలను గుర్తించిన గ్రామ మహిళలు సమావేశమై మళ్లీ మోతి బాయినే వీఓఏగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ ఎంపిక గ్రామ మహిళల సమష్టి నిర్ణయమని, ఎలాంటి రాజకీయ ఉద్దేశాలు లేవని మహిళా సంఘాల నాయకులు స్పష్టం చేశారు. ఇటీవల పెద్దమందడి మండల మహిళా సమాఖ్య భవనం సమీపంలో గ్రామ సర్పంచ్ భర్త రాజకీయ కక్షతో తన వర్గానికి చెందిన వ్యక్తిని వీఓఏగా నియమించాలనే ఉద్దేశంతో అనవసర ఆరోపణలు చేస్తూ, మహిళా సంఘాల నాయకులపై దౌర్జన్యానికి పాల్పడుతూ బెదిరింపులకు దిగుతున్నారని మహిళలు ఆరోపించారు. ఈ విషయమై సంబంధిత అధికారులు గ్రామానికి వచ్చి సమావేశం నిర్వహించగా, గ్రామ మహిళా సంఘాలన్నీ మోతి బాయినే వీఓఏగా కావాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రామ మహిళల ఏకాభిప్రాయాన్ని గౌరవించి, చీకరు చెట్టు తాండ వీఓఏ పదవిని మోతి బాయి కి తిరిగి కేటాయించాలని కోరుతూ మహిళా సంఘాల తరఫున బుధవారం మండల అభివృద్ధి అధికారి, జిల్లా కలెక్టర్ మరియు గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. వీఓఏ నియామకంలో జాప్యం మరియు అనవసర జోక్యాలవల్ల మహిళా సంఘాల పనితీరులో ఆటంకాలు ఏర్పడుతున్నాయని, దీనివల్ల గ్రామ మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ మహిళల అభిప్రాయాలను గౌరవించి, మోతి బాయి కి వీఓఏ పదవిని తిరిగి అప్పగించాలనిఈతీర్మానం ద్వారా సంబంధిత అధికారులను గట్టిగా కోరారు. ఈ తీర్మానానికి గ్రామంలోని మహిళా సంఘాల నాయకులు మద్దతు తెలుపుతూ సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళా సంఘాల సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# నవోదయనగర్ బస్తీ కమాన్ నిర్మాణానికి రూ.10 వేల విరాళం

## - బస్తీ అభివృద్ధికి సహకారం అందించిన వంజరి ప్రవీణ్ కరిపే



నాచారం, జనవరి 28 (తెలంగాణ ముచ్చట్లు): ఉప్పల్ నియోజకవర్గం నాచారం సర్కిల్ మీర్పేట్ హెచ్?బీ కాలనీ డివిజన్ పరిధిలోని నవోదయనగర్ బస్తీలో నిర్మించనున్న కమాన్ పనుల కోసం బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు వంజరి ప్రవీణ్ కరిపే రూ.10,000/- (పది వేల రూపాయలు) నగదు విరాళంగా అందజేశారు. బస్తీ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ఈ సహాయాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా బస్తీ నాయకుల సమక్షంలో బస్తీ అధ్యక్షులు సింగపాక లింగంకు విరాళాన్ని అధికారికంగా అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, బస్తీకి గుర్తింపుగా నిలిచే కమాన్ నిర్మాణం పూర్తయితే స్థానికులలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, బస్తీ సౌందర్యం మరింత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కొయ్యాడ జైపాల్, ఇంద్రాల సత్యనారాయణ, ముక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొని కమాన్ నిర్మాణానికి తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. బస్తీ అభివృద్ధికి ఎప్పుడూ ముందుంటున్న వంజరి ప్రవీణ్ కరిపే సేవలను వారు ప్రశంసించారు. బస్తీ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని వంజరి ప్రవీణ్ కరిపే ఈ సందర్భంగా తెలిపారు.

# మున్నూరుకాపుల ఐక్య గళం.. అభివృద్ధికి సంకల్పం

## - జిల్లా మున్నూరుకాపు సంఘం ప్రథమ కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహణ

## - మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థులకు అండగా నిలుస్తాం: జిల్లా అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్ పటేల్





చర్లపల్లి, జనవరి 28 (తెలంగాణ ముచ్చట్లు):మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో మున్నూరుకాపుల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా జిల్లా మున్నూరుకాపు సంఘం కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. బుధవారం చర్లపల్లి సమీపంలో జిల్లా మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్ పటేల్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలోని మున్నూరుకాపుల రాజకీయ, సామాజిక భవిష్యత్తుకు కీలకమైన అంశాలపై చర్చించి మూడు ప్రధాన అజెండాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మున్నూరుకాపుల ఆత్మగౌరవాన్ని చాటేలా అభ్యర్థులకు అజెండా పరంగా సంపూర్ణ మద్దతు తెలపాలని తీర్మానించారు. అలాగే శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కీసరగుట్టలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. సంఘ ఆర్థిక లావాదేవీల్లో పారదర్శకత కోసం కొత్త బ్యాంక్ ఖాతా ప్రారంభం, సంఘ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని సమావేశంలో నిర్ణయించారు. సంఘ కార్యకలాపాలను మరింత బలోపేతం చేసేందుకు నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఎన్ఆర్ఐ తరణ్ బీమిని పటేల్‌ను ఐటీ సెల్ కన్వీనర్‌గా నియమించారు. అదేవిధంగా ఆకుల శ్రీనివాస్, మహేంద్ర, తోట నరేష్ పటేల్, ఆకుల మోహన్, ఆకుల యశవంత్, సంకూరి ప్రవీణ్ కుమార్, గుండా నరేందర్‌లకు వివిధ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్ పటేల్ మాట్లాడుతూ, జిల్లాలోని మున్నూరుకాపులందరినీ ఒకే తాటిపైకి తీసుకువచ్చి సంఘాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యమన్నారు. త్వరలోనే మండల స్థాయి కమిటీలతో సమావేశాలు నిర్వహించి క్షేత్రస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘానికి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.

### గంగారం గ్రామంలో ఘనంగా మండల స్థాయి

# సీఎం కప్ ఆటల పోటీలు





సత్తుపల్లి, జనవరి 28 (తెలంగాణ ముచ్చట్లు): స్థానిక మండల పరిధిలోని బి గంగారం గ్రామంలో బుధవారం మండల స్థాయి సీఎం కప్ ఆటల పోటీలు ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ, ఉత్సాహంగా పోటీ చేశారు. క్రీడా ప్రతిభతో విజయం సాధించిన విద్యార్థులు, విద్యార్థినీలకు బహుమతులు, మెడల్స్, మెమెంటోలు అందజేయడం ద్వారా వారికి ప్రోత్సాహాన్ని ఇచ్చారు. కీర్తిశేషులు దాసరి వీరారెడ్డి గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విజేతలకు మెడల్స్, మెమెంటోలు, మరియు సర్టిఫికెట్లు అందజేయడం ద్వారా వారిని పురస్కరించారు. పోటీలలో విజయం సాధించిన విద్యార్థుల కోసం గంగారం గ్రామ సర్పంచ్ కాకర్ల రేవతి, బేతుపల్లి సర్పంచ్ దొడ్డ రాజేంద్రప్రసాద్ (అమ్ములు), రామగోవిందాపురం సర్పంచ్ మందపాటి మౌనికా రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం జయరాజు మరియు గ్రామ పెద్దలు ప్రత్యేకంగా హాజరై బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విజేతలకు ప్రోత్సాహక సందేశాలు ఇచ్చి, విద్యార్థులు క్రీడల్లో మాత్రమే కాకుండా, చదువులోనూ, సమాజ సేవలోనూ సక్సెస్ సాధించాలని ఆకాంక్షించారు. పాల్గొన్న ప్రతీ విద్యార్థి జోష్‌ఫుల్‌గా మరియు క్రీడా స్పిరిట్‌తో ప్రదర్శన ఇచ్చారు. అంతేకాక, ఈ పోటీలు యువతలో క్రీడా పట్ల ఆసక్తి పెంచడంతో పాటు, సమగ్ర వ్యక్తిత్వ వికాసంలో కీలక పాత్ర పోషిస్తాయని గ్రామ సర్పంచ్, పాఠశాల హెచ్‌ఎం పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని పెద్దలు, స్థానికులు కూడా హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు.

## సల్కెలపూర్ ఘటన దోషులను వెంటనే అరెస్ట్ చేయాలి

### - క్రిస్టియన్ల పై దాడులు అణిచివేతకు నిదర్శనం

### - ఆర్ఎంపీ రాష్ట్ర నాయకులు డిమాండ్




ఖిల్లా ఘనపూర్, జనవరి28 (తెలంగాణ ముచ్చట్లు):క్రిస్టియన్లపై జరుగుతున్న దాడులు మత స్వేచ్ఛను అణిచివేయడమేనని ఆర్ఎంపీ రాష్ట్ర నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆర్ఎంపీ వ్యవస్థాపక అధ్యక్షులు దేశభక్త డాక్టర్ అద్దంకి రంజిత్ ఓఫీర్ ఆదేశాల మేరకు చేపట్టిన చలో వనపర్తి కార్యక్రమంలో భాగంగా ఈ ఘటనపై ఘాటైన నిరసన వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లా ఘనపూర్ మండలం సల్కెలపూర్ గ్రామంలో ఆదివారం హెబ్రోన్ పాస్టర్ డేవిడ్ తన సతీమణి మరియు సంఘ సభ్యులతో కలిసి ప్రార్థన చేసుకుంటున్న సమయంలో వారి ఇంటిపై దాడి చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆర్ఎంపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. వెంకటేశ్ తెలిపారు. ఈ దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేసి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఖిల్లా ఘనపూర్ పోలీస్ స్టేషన్‌లో స్థానిక ఎస్సై కి ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. క్రిస్టియన్లు తమ విశ్వాసాన్ని స్వేచ్ఛగా ఆచరించుకునే హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ఆ హక్కును హరించే ప్రయత్నాలను సహించబోమని ఆర్ఎంపీ నాయకులు స్పష్టం చేశారు. పాస్టర్ కుటుంబానికి మరియు సంఘ సభ్యుల ప్రాణాలకు పూర్తి భద్రత కల్పించాలని, ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సింలు, మధు పాలమాకుల సువార్త రాజు , స్వరాజ్ , సత్య రాజు, ప్రభు, ప్రభుదాస్, సునిల్ రాజ్ , ఫిల్లిప్ , కృష్ణా, సురేష్ ,షెకీన్, సుధాకర్ తదితర ఆర్ఎంపీ రాష్ట్ర, జిల్లా నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాప్రా మండలంలో ముఖ్యమంత్రి కప్--2025--26

### - మండల స్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభం





కుషాయిగూడ, జనవరి 28 (తెలంగాణ ముచ్చట్లు): ముఖ్యమంత్రి కప్--2025--26లో భాగంగా కాప్రా మండల స్థాయి 2వ ఎడిషన్ క్రీడా పోటీలు మంగళవారం కుషాయిగూడలోని జడ్పీహెచ్ఎస్ కుషాయిగూడ ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. అధికారులు, విద్యాశాఖ ప్రతినిధుల సమక్షంలో ఈ క్రీడా పోటీలు ఉత్సాహభరితంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ బి. రాజేష్, సీఐ భాస్కర్, ఎస్ఐ శ్రీనివాస్, ఎన్‌జీఓ ప్రతినిధి నరసిములు ముఖ్య అతిథులుగా పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అలాగే జడ్పీహెచ్ఎస్ కుషాయిగూడ హెచ్‌ఎం అరుణా దేవి, ఎం.ఎం. పద్మావతి, పీడీ సునీల్, పీడీ వరలక్ష్మి కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ మండల స్థాయి టోర్నమెంట్‌లో కాప్రా మండల పరిధిలోని పాఠశాలల నుంచి సుమారు 250 మంది విద్యార్థులు పాల్గొని ఖో--ఖో, కబడ్డీ, వాలీబాల్, క్యారమ్స్, చెస్ వంటి విభిన్న క్రీడల్లో తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. మొదటి రోజు బాలికల ఖో--ఖో, జూనియర్ బాలుర ఫైనల్స్‌తో పాటు చెస్, ఖో--ఖో, గిట్స్ పోటీలు విజయవంతంగా ముగిశాయి. వాలీబాల్ ఫైనల్ మ్యాచ్‌లు ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేశాయి. బుధవారం కబడ్డీ, క్యారమ్స్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు.

## స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో శ్రీశ్రీ మహాప్రస్థానం కావ్య విశ్లేషణ



ఏ ఎస్ రావు నగర్, జనవరి 28 (తెలంగాణ ముచ్చట్లు): తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమల నగర్ సీఐటీయూ కార్యాలయంలో మహాకవి శ్రీశ్రీ రచించిన మహాప్రస్థానం కావ్యంపై స్టడీ సర్కిల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు సమన్వయకర్తగా వ్యవహరించారు. కార్యక్రమంలో ముందుగా ప్రముఖ జర్నలిస్టు గుమ్మడి హరిప్రసాద్ మాట్లాడుతూ శ్రీశ్రీ మహాప్రస్థానం కావ్యంపై విస్తృతంగా వివరణ ఇచ్చారు. 1935 నుంచి 1940 మధ్యకాలంలో రచించిన ఎన్నో కీలక కవితలను 1950లో మహాప్రస్థానంగా ప్రచురించినట్లు తెలిపారు. సనాతన బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన శ్రీశ్రీ ప్రారంభంలో చందోబద్ధమైన రచనలు చేసినప్పటికీ, అవి వాస్తవ జీవితానికి దూరంగా ఉన్నాయని గుర్తించి, మిత్రులు కొంపల్లి జనార్ధన్ వంటి వారి సహచర్యంతో తన కవిత్వాన్ని ప్రజల జీవన సత్యాలకు దగ్గరగా మలిచారని వివరించారు. ఆకాశంలో హడావుడిగా తిరిగే జగన్నాథ రథచక్రాలను భూమార్గం పట్టించినట్లు, చందోబద్ధమైన బావ శృంఖలాలను ఛేదిస్తూ మానవ జీవితానికి అనుగుణమైన నూతన సమాజ నిర్మాణానికి శ్రీశ్రీ గొప్ప రచనలు చేశారని పేర్కొన్నారు. మిత్రుడు జనార్ధన్?కు అంకితం ఇచ్చి అదే ప్రారంభ కవితగా ఉండటం గొప్ప ఆదర్శమని అన్నారు. అలాగే ఈ పుస్తకానికి చలం రాసిన యోగ్యతాపత్రం మహాప్రస్థానంకి మరింత వన్నె తెచ్చిందని తెలిపారు. సామాజిక ఉద్యమ నాయకులు జయరాజు మాట్లాడుతూ శ్రీశ్రీ కవిత్వం, ముఖ్యంగా మహాప్రస్థానం భావితరాలకు ఎంతో ఉపయోగకరమని చెప్పారు. ఈ శతాబ్దపు కావ్యాలలో మహాప్రస్థానం అగ్రస్థానంలో నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. వారు కూడా కొన్ని కవితలను చదివి వాటి భావాలను విశ్లేషించారు. సమన్వయకర్త గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ మహాప్రస్థానం సోషలిజం మార్గానికి బాటలు వేసిన గొప్ప కావ్యమని, తెలుగు ప్రజానీకానికి దానిని శ్రీశ్రీ అద్భుతంగా అందించారని తెలిపారు. 'దేశ చరిత్రలు', 'భిక్ష వర్షసి', 'బాటసారి', 'గర్జించు రష్యా', 'రథచక్రాలు' వంటి కవితలను చదివి వాటి భావాలు అందరినీ ఆలోచింపజేశాయని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు మహాప్రస్థానంలోని వివిధ కవితలను ఆకళింపు చేసుకొని ప్రశంసించారు. అనంతరం సభ్యులందరూ కలిసి మహాకవి శ్రీశ్రీకి జేజేలు పలికారు. చివరగా సమన్వయకర్త గొడుగు యాదగిరిరావు కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ఉదయ భాస్కర్, శంకర్ రెడ్డి, పి. మల్లేశం, ఏ.కే. దుర్గాచారులు, జయరాజు, హరిప్రసాద్, సాంసన్, గౌసియా శ్రీనివాసరావు, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భవానీ నగర్‌లో బస్తీ బాట కార్యక్రమం

### -ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి: నెమలి అనిల్ కుమార్





మల్లాపూర్, జనవరి 28 (తెలంగాణ ముచ్చట్లు): ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని భవానీ నగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బస్తీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నేత నెమలి అనిల్ కుమార్ నేతృత్వం వహించగా, స్థానికుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కాలనీవాసులతో కలిసి విద్యుత్ పోల్స్?కు సంబంధించిన సమస్యలు, అండర్?గ్రౌండ్ డ్రైనేజ్ ఇబ్బందులు, అలాగే నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు పనుల పురోగతిని పరిశీలించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, తక్షణమే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ తాండ్ర శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు మక్తాల బాలరాజ్ గౌడ్, జాయింట్ సెక్రటరీ ఉండం శ్రీనివాస్, కొయలకొండ రాజేష్, లక్ష్మీపతి, అన్వర్, అశోక్ గౌడ్, విలాయత్ ఖాన్, మహేష్ పాల్గొన్నారు. అలాగే స్థానిక నాయకులు బాబు భాయ్, వెంకటేష్, రమేష్ నాయక్, ప్రవీణ్, అమ్ము భాయ్, రఘు, మహిళలు తదితరులు పాల్గొని తమ సమస్యలను వివరించారు.


## మంచిర్యాల ఎమ్మెల్యే నివాసంలో మంత్రి జూపల్లి కృష్ణారావుతో భేటీ

మంచిర్యాల జనవరి 28 : మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నివాసానికి తెలంగాణ రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక ఒ పురావస్తు శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు బుధవారం విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి జూపల్లి కృష్ణారావును శాలువాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఫిబ్రవరి 11వ తేదీన జరగనున్న మున్సిపల్ మరియు కార్పొరేషన్ ఎన్నికలపై మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సుదీర్ఘంగా చర్చించారు. ఎన్నికల్లో పార్టీ వ్యూహాలు, ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ స్థానాల్లో, లక్సెట్టిపేట మున్సిపాలిటీలోని 15 కౌన్సిలర్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ప్రజలు పార్టీకి పూర్తి మద్దతు అందిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273

# సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో నమూనా ఈఏపీసెట్--2026కు విశేష స్పందన

## - గంగారంలో ఎం.పి.సి విద్యార్థులకు ప్రతిభా పరీక్ష నిర్వహణ



సత్తుపల్లి, జనవరి 28 (తెలంగాణ ముచ్చట్లు):మండల పరిధిలోని బి గంగారం సాయిస్ఫూర్తి స్వయంప్రతిపత్తి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో సత్తుపల్లి, అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయిలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఇంటర్మీడియట్ కళాశాలల ఎం.పి.సి విద్యార్థినీ, విద్యార్థుల కోసం సాయిస్ఫూర్తి స్వయంప్రతిపత్తి ఇంజనీరింగ్ కళాశాలలో నమూనా ఈఏపీసెట్--2026 ప్రవేశ పరీక్షను నిర్వహించారు. సాయిస్ఫూర్తి స్వయంప్రతిపత్తి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు మరియు సిబ్బంది వ్యయప్రయాసలతో నేటి విద్యార్థినీ, విద్యార్థులకు సాంకేతిక విద్యపై అవగాహన కల్పించాలనే పట్టుదలతో ఈ నమూనా ఈఏపీసెట్--2026 ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షను బహుళ ఐచ్ఛిక విధానంలో నిర్వహించారు. ఈ పరీక్ష విధానం ప్రకారం గణితం -- 80 ప్రశ్నలు, 80 మార్కులు, రసాయనశాస్త్రం -- 40 ప్రశ్నలు, 40 మార్కులు, భౌతికశాస్త్రం -- 40 ప్రశ్నలు, 40 మార్కులు, మొత్తం 160 ప్రశ్నలు, 160 మార్కులు, 180 నిమిషాల వ్యవధిలో ప్రవేశ పరీక్ష నిర్వహించబడినట్లు కళాశాల నమూనా ఈఏపీసెట్--2026 ప్రవేశ పరీక్ష కన్వీనర్ మరియు కళాశాల ఈఈఈ విభాగాధిపతి కోట రామకృష్ణప్రసాద్ వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి మాట్లాడుతూ ఇటువంటి పరీక్షల ద్వారా విద్యార్థినీ, విద్యార్థులు తమ నైపుణ్యాలను పరీక్షించుకోవడంతో పాటు పరీక్షల పట్ల ఉండే భయం, బిడియం వంటి భావాలను దూరం చేసుకోవచ్చని తెలిపారు. విద్యలో పరీక్షలు విజయానికి ఒక సోపానమని, శాయశక్తులా కృషి చేస్తే ఆ కృషే అద్భుతమైన ఫలితాలను అందిస్తుందని అన్నారు. విద్యపై దృష్టి కేంద్రీకరించి సానుకూలంగా, ప్రశాంతంగా పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు ఆత్మవిశ్వాసంతో ఉండాలని సూచించారు. విద్యార్థినీ, విద్యార్థులు పట్టుదలతో చదివి అత్యధిక మార్కులు సాధించి ఉత్తమ ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ ప్రవేశ పరీక్షకు సంబంధించిన పూర్తి వివరాలకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి సెల్ నంబరు 9963084558, కళాశాల ప్రవేశాల ఇన్?చార్జి కోట రామకృష్ణప్రసాద్ మొబైల్ నంబరు 9642621363లను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి మరియు ప్రతినిధి దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పరీక్షకు హాజరైన విద్యార్థినీ, విద్యార్థులకు ఇంటర్మీడియట్ అనంతరం ఉన్నత కోర్సులకు సంబంధించిన విషయాలపై అవగాహన కల్పించారు. ఇంటర్మీడియట్ పూర్తయ్యాక ఏ విభాగంలో చదువు కొనసాగించాలన్న ఆలోచన విద్యార్థుల్లో మొదలవుతుందని తెలిపారు. ఇంటర్మీడియట్ కోర్సుల ద్వారానే ఇంజనీరింగ్ విద్యను అభ్యసించే అవకాశం లభిస్తుందని వివరించారు. చిన్న వయసులోనే ఉద్యోగంలో స్థిరపడాలనుకునే వారు, ఇంజనీరింగ్ నిపుణులుగా ఎదగాలనుకునే విద్యార్థులకు ఇంటర్మీడియట్ కోర్సులు మంచి వేదికగా నిలుస్తున్నాయని చెప్పారు. ప్రస్తుతం ఇంజనీరింగ్?లో పట్టభద్రులైన అనేక మంది ఎఐ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానంతో సాఫ్ట్?వేర్ రంగంలో మంచి వేతనాలతో జీవితంలో స్థిరపడుతున్నారని తెలిపారు. చదువుకు తగ్గ ఉద్యోగాలు సాధించి చాలామంది విదేశాల వైపు ప్రయాణం సాగిస్తున్నారని అన్నారు. ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరిన విద్యార్థులు మార్కెట్ అవసరాలకు తగిన నైపుణ్యాలు పెంపొందించుకొని ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవడంలో ముందుంటున్నారని చెప్పారు. అంతేకాకుండా ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు ఈఏపీసెట్--2026లో సాధించిన ర్యాంకు ఆధారంగా కౌన్సెలింగ్ విధానంలో నేరుగా ఇంజనీరింగ్ బీటెక్ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత, రాజ్యసభ సభ్యుడు మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి, విపాసన విద్యా ట్రస్టీ బండి అన్విద వర్చువల్ విధానం ద్వారా విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి మరియు ప్రతినిధి దాసరి ప్రభాకర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి, కళాశాలలోని అన్ని ఇంజనీరింగ్ విభాగాల అధ్యాపకులు, సిబ్బంది మరియు ఇంటర్మీడియట్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ రోజు కళాశాలలో నిర్వహించిన నమూనా ఈఏపీసెట్--2026 పరీక్షను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి పర్యవేక్షించారు.

# రామగుండం పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## - ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్
## - ప్రెస్ క్లబ్ క్యాలెండర్ ఆవిష్కరణ



గోదావరిఖని, జనవరి 28 : పరిశ్రమలకు పుట్టినిల్లుగా ఉన్న రామగుండం నియోజకవర్గాన్ని పునర్నిర్మానం చేసే కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ముద్రించిన 2026వ సంవత్సర క్యాలెండర్లను బుధవారం ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ప్రెస్ క్లబ్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ మాట్లాడుతూ అన్ని వనరులు అందుబాటులో ఉండి కూడా దశాబ్దాల కాలంగా రామగుండం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాను వేదికగా చేసుకొని అసత్యపు ప్రచారాలు, ఆరోపణలు, విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు. సింగరేణి, ఎన్టీపీసీ నిధులతో గత పాలకులు ఇతర ప్రాంతాలను అభివృద్ధి చేశారే తప్ప మన ప్రాంత ప్రగతిని పట్టించుకోలేదని ఆరోపించారు. నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచిన తాను, ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. మార్పు ఇప్పుడే మొదలైందని, రాబోయే రోజుల్లో ఘనమైన అభివృద్ధిని ప్రజల ముందు ఆవిష్కరిస్తానని అన్నారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డి.మాధవరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి గద్దం శ్యాం కుమార్ గౌడ్, కోశాధికారి టి.రాజ్‌కుమార్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్, సీనియర్ జర్నలిస్టులు అల్లెంకి లచ్చయ్య, వేల్పుల నారాయణ, శ్రీదాస్యం లక్ష్మయ్య, పాలకుర్తి విజయ్ కుమార్, కోల లక్ష్మణ్, మాదాసి రామ్మూర్తి, పూదరి కుమార్, దయానంద్ గాంధి, పందిళ్ళ శ్యాంసుందర్, మల్లిక్, చంద్రశేఖర్ రెడ్డి, తగరపు శంకర్, నిట్టూరి జీవన్ బాబు, జక్కం సత్యనారాయణ, రామ్ శంకర్, సత్యం, కేవిస్ వాసు, ఏబీఎన్ శేఖర్, గంట రవి, శంకర్, కుమార్, కిషన్, చందుపట్ల తిరుపతిరెడ్డి, రంగు తిరుపతి, రంగు రాజయ్య, మాటేటి శ్రీనివాస్, ఇజ్జగిరి శ్యాం, చింతిరెడ్డి కొండాల్ రెడ్డి, బొల్లం మధు, రాందేని సదానందం, ఎస్కే శంకర్, సుధీర్ పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు పరిశీలించిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి





ఉప్పల్, జనవరి (తెలంగాణ ముచ్చట్లు):ఉప్పల్ డివిజన్ పరిధిలోని రాజ్?నగర్ కాలనీ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తామని కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి అన్నారు. రాజ్‌నగర్ కాలనీలో రూ.42 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్?ఛార్జ్ మందుముల పరమేశ్వర్?రెడ్డితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు స్థానిక సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, వర్షం కురిసినప్పుడు రోడ్లన్నీ నీటితో నిండిపోతున్నాయని వివరించారు. స్పందించిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్?రెడ్డి, డ్రైనేజీతో పాటు వర్షపు నీటి సమస్యల పరిష్కారానికి సకాలంలో అవసరమైన పనులు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డీఈ వెన్నెల్ గౌడ్, ఏఈ రాజ్ కుమార్, హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారి సత్యనారాయణ, దుబ్బ నర్సింహ రెడ్డి, కలూరి వేణు, అయోధ్య, సల్లా ప్రభాకర్ రెడ్డి, జీవన్ రెడ్డి, డేవిడ్, కిషోర్, కేశవ రావు, పవన్, బాలు, నాగరాజు, రాజ్ కుమార్, చంద్రం ప్రశాంత్, చారి, శ్రీ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలలో సివిల్ డ్రెస్ అందజేసిన ఉపాధ్యాయుడు

## - హాజరు శాతం పెంచేందుకు స్వంత ఖర్చులతో అందజేత
## - ఉపాధ్యాయుని అభినందించిన విద్యార్థినులు
## - ఉపాధ్యాయుడు బైరు సురేందర్ రెడ్డి




స్టేషన్ ఘనపూర్,జనవరి28(తెలంగాణ ముచ్చట్లు):సంక్రాంతి సెలవులు ముగిసిన వెంటనే విద్యార్థినులు పాఠశాలకు తిరిగి వచ్చే విధంగా వారిని ప్రోత్సహించేందుకు ఉపాధ్యాయుడు వినూత్న ఆలోచన చేసి అందరినీ ఆకట్టుకున్నాడు... మండల పరిధిలోని శివునిపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో సంక్రాంతి సెలవుల తర్వాత మొదటి రోజే పాఠశాలకు హాజరైతే విద్యార్థినీలకు ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుడు బైరు సురేందర్ రెడ్డి ఆఫర్ ప్రకటించారు. అనంతరం సంక్రాంతి పండుగ సెలవుల తర్వాత మొదటి రోజు పాఠశాలకు హాజరైన పదవ తరగతి 13 విద్యార్థినులు హాజరు అయ్యారు . పాఠశాల ఉపాధ్యాయుడు బైరు సురేందర్ రెడ్డి స్వంత ఖర్చులతో సివిల్ డ్రెస్ లు పాఠశాల హెచ్ఎం చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు బైరు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం విద్యార్థినులకు సివిల్ డ్రెస్ పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. పాఠశాలలో విద్యార్థినుల హాజరు శాతం పెంచేందుకు ఉపాధ్యాయుడు ముందుకు రావడంతో విద్యార్థినులు ఆనందంగా ఉన్నారని తెలిపారు. పాఠశాలలో మిగతా విద్యార్థినులకు రెగ్యులర్ పాఠశాలలో ఉండే విధంగా పోటీ పడాలని సూచించారు. 100 శాతం హాజరు శాతం ఉన్న విద్యార్థినులకు కూడా ఏదో ఒకటి చేయాలని ఆలోచన ఉందని తెలిపారు. ఈ నిర్ణయం తీసుకున్నా బైరు సురేందర్ రెడ్డి అనే ఉపాధ్యాయునికి విద్యారినిలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి, ఉపాధ్యాయులు వాసు, సుమలత , శ్రీమతి, దశరత్, సుజాత, వీరన్న తో పాటు విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# తీరని బాధ.!

ఆనందభరితమైన క్షణాల్ని రాసినంత సులభంగా
నా దుఃఖపూరితమైన గాయల్ని రాయలేను నేను.

ఎన్నెన్నో రాస్తుంటా కాని,
సొంత కథని రాసుకునేందుకు చేయి కదలదు ఎందుకో
అక్షరాలూ ఒలకవు.

రాయడం కష్టం అంటారీ జనాలు గాని,
రాయడం సులువే.
దుఃఖని...
ఆ దుఃఖనిచ్చే మనుషుల గూర్చి రాయడమూ సులువే.
కష్టమల్లా..,
సొంత దుఃఖన్ని రాయడమే.

అది గుండెల్లో మోయలేని బరువు.
కాగితానికప్పజెప్పి దించుకోలేని బరువు.!!



దియా విఘ్నేష్

# భద్రాద్రి జిల్లాలో తొలిరోజు ఏడు నామినేషన్లు

భద్రాద్రి-కొత్తగూడెం, జనవరి 28 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. మొత్తం106 వార్డు స్థానాలు ఉన్నాయి. అశ్వరావుపేట మున్సిపాలిటీలో 22 వార్డులుఉండగాతొలిరోజుమూడు నామినేషన్లు దాఖలు అయ్యాయి.

# భక్తుల కోలాహలం నడుమ గద్దెపై కొలువుదీరిన సారలమ్మ

గోదావరిఖని టౌన్, జనవరి 28 : గోదావరిఖని శివారులోని గోదావరి నదీ తీరాన ఏర్పాటు చేసిన సమ్మక్క-సారలమ్మ జాతర బుధవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఆయన సతీమణి మనాలి ఠాకూర్, కోయ పూజారుల పూజా కార్యక్రమాలతో ప్రారంభం కాగా రాత్రి మేడారం నుండి వచ్చిన కోయ పూజారులు స్థానిక బి గెస్ట్ హౌజ్ సమీపంలోని ఆలయం నుండి సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజును భక్తుల కోలాహలం నడుమ డప్పుచప్పుళ్లతో అట్టహాసంగా గద్దెలకు తీసుకువచ్చారు. బి గెస్ట్ హౌస్ సమీపం నుండి సారలమ్మను గద్దెలకు తీసుకువస్తున్న సమయంలో అడుగడుగున భక్తులు అమ్మవారికి అడ్డంగా వస్తూ శివసత్తులు పూనకాలతో అమ్మవారిని మొక్కుకున్నారు. పోలీస్ బందోబస్తు నడుమ సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజును గద్దెల వద్దకు తీసుకువచ్చి తమ గద్దెలకు చేర్చారు. అనంతరం కోయ పూజారుల పూజా కార్యక్రమాలతో సారలమ్మను గద్దెపై ప్రతిష్టించారు. కాగా గురువారం రాత్రి సమ్మక్క గద్దెకు రానుంది.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక
గురువారం 29-1-2026
వరంగల్


# సినిమా న్యూస్




## హీరో నేనే విలనూ నేనే.. 'యానిమల్' 3 భాగాలుగా!



రణబీర్ కపూర్ - సందీప్ వంగా కాంబినేషన్‌లో 'యానిమల్' సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇది కేవలం ఒక సీక్వెల్‌తో ముగిసిపోయేది కాదు.. మొత్తం మూడు భాగాలుగా రాబోతోంది. ఆ మేరకు రణబీర్ కపూర్ స్వయంగా ఈ విషయాన్ని ధృవీకరించారు. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఈ కథను ఒక ట్రయాలజీగా ప్లాన్ చేశారు. మొదటి భాగం 'యానిమల్' కాగా, రెండో భాగం 'యానిమల్ పార్క్'. మూడవ భాగానికి సంబంధించిన వివరాలు వెల్లడి కావాల్సి ఉంది. ఇంతలోనే ఇప్పుడు యానిమల్ సీక్వెల్ 'యానిమల్ పార్క్' షూటింగ్ 2027 లో ప్రారంభం కానుందని రణబీర్ ధృవీకరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కొన్నాళ్ల పాటు వేచి చూడక తప్పదని కూడా రణబీర్ అన్నారు. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్రస్తుతం ప్రభాస్ హీరోగా 'స్పిరిట్' సినిమా పనుల్లో బిజీగా ఉన్నారు. ఆ సినిమా పూర్తయిన తర్వాతే సీక్వెల్ పట్టాలెక్కుతుంది. యానిమల్ రెండో భాగంలో రణబీర్ కపూర్ ద్విపాత్రాభినయం చేస్తారు. మొదటి భాగం చివరలో చూపించిన నెగటివ్ క్యారెక్టర్ (అజీజ్) కి, రణవిజయ్ కి మధ్య జరిగే పోరు చాలా భయంకరంగా ఉండబోతుందని సమాచారం. రెండో భాగంలో విలన్ ఎవరంటే..? మొదటి భాగం చివరిలో అజీజ్ అనే పాత్ర ప్లాస్టిక్ సర్జరీ ద్వారా రణబీర్ (రణవిజయ్) పోలికలను పొందుతుంది. అంటే రెండో భాగం 'యానిమల్ పార్క్'లో రణబీర్ తనతో తనే యుద్ధం చేసుకోబోతున్నారు. ఈ సినిమాలో విలన్ 'అజీజ్' పాత్ర రణవిజయ్ కంటే క్రూరంగా ఉంటుందని సమాచారం. "ఇది చాలా థ్రిల్లింగ్‌గా ఉంది. హీరో, విలన్.. ఈ రెండు పాత్రలనూ నేనే పోషిస్తున్నాను" అని రణబీర్ స్వయంగా వెల్లడించారు. మొదటి భాగంలో తండ్రి (అనిల్ కపూర్) కోసం రణవిజయ్ చేసిన విధ్వంసాన్ని చూశాం. రెండో భాగంలో ఈ బంధం ఇంకా ఏ మలుపులు తిరుగుతుందో, తండ్రిని కాపాడుకోవడానికి ఈ 'డబుల్ రోల్' చిక్కుముడులను రణవిజయ్ ఎలా విప్పుతాడో అనేది కథలో కీలకం కానుంది. 2027లో యానిమల్ పార్క్ షూటింగ్ మొదలవుతుంది. అయితే అంతకంటే ముందే రణబీర్ నుండి మరికొన్ని భారీ చిత్రాలు రానున్నాయి. వీటిలో భన్సాలీ 'లవ్ అండ్ వార్' జూన్ 2026లో విడుదల కానుంది. అటుపై నితీష్‌తివారీతో 'రామాయణం' 2026 దీపావళికి విడుదలవుతుంది.సీక్వెల్ ఆలస్యానికి కారణమేమిటి? అని ప్రశ్నిస్తే, సినిమా నాణ్యతను పెంచడానికే తప్ప వెనకడుగు వేయడం కాదని రణబీర్ స్పష్టం చేశారు. సందీప్ వంగా ఈ పాత్రల మనస్తత్వాలను ఇంకా లోతుగా విశ్లేషించాలని భావిస్తున్నారు. సందీప్ రెడ్డి వంగా సినిమాల్లో ఉండే ఆ 'తీవ్రమైన డ్రామా'ను మళ్ళీ పెద్ద తెరపై చూడాలంటే 2027 వరకు ఓపిక పట్టాల్సిందే!

## ఎలిగెంట్ లుక్ లో మెస్మరైజ్ చేస్తున్న తమన్నా!




బాలీవుడ్ నుండి టాలీవుడ్ వరకు తన అందం, అభినయంతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా, సోషల్ మీడియాలో మరోసారి సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. తాజాగా ఆమె పోస్ట్ చేసిన ఫోటోలు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. ఎప్పుడూ ట్రెండీగా ఉండే తమన్నా, ఈసారి క్లాసిక్ , ఎలిగెంట్ లుక్ లో మెరిసిపోతూ కుర్రకారు గుండెల్లో సెగలు పుట్టిస్తోంది. స్టైలిష్ అవుట్‌ఫిట్‌లో మెరిసిపోతున్న మిల్కీ బ్యూటీ ను చూసి అభిమానులు క్వీన్ ఆఫ్ స్టైల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.. తమన్నా తన ఫ్యాషన్ సెన్స్ గురించి చెబుతూ ఆభరణాల ఎంపికపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "నాకు ఆభరణాలు అంటే ఎప్పుడూ కేవలం ఇతరుల దృష్టిని ఆకర్షించడం గురించి మాత్రమే కాదు, అవి మన వ్యక్తిత్వానికి ఎంతలా అమరుతాయనేది ముఖ్యం. ఆభరణం మన వ్యక్తిగత శైలిని పెంచాలి తప్ప, అది మనల్ని అధిగమించకూడదు" అని ఆమె పేర్కొన్నారు. తాను ఎప్పుడూ మెరుగైన బేసిక్స్‌ను ఇష్టపడతానని, సహజంగా అనిపించే వస్తువులను ధరించడం, ఒక ఉద్దేశంతో వాటిని సేకరించడం తన అలవాటని వివరించారు. చక్కటి ఆభరణాలలో పెట్టుబడి పెట్టడం అంటే, అవి కేవలం అలంకరణ వస్తువులుగా కాకుండా, మనల్ని మనం వ్యక్తీకరించే విధానంలో ఒక భాగంగా మారాలని ఆమె తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. తమన్నా షేర్ చేసిన తాజా ఫోటోలలో ఆమె ధరించిన అవుట్‌ఫిట్ ఆమె ఎలిగెన్స్‌ను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లింది. మినిమల్ మేకప్, సింపుల్ హెయిర్ స్టైల్ , ఆమె సిగ్నేచర్ స్మైల్‌తో కెమెరాకు ఫోజులిచ్చిన తీరు నెటిజన్లను కట్టిపడేస్తోంది. ఎలిగెన్స్ అంటే కేవలం బట్టలు మాత్రమే కాదు, అది మన ఆటిట్యూడ్‌లో ఉంటుంది అని చెప్పకనే చెబుతోంది ఈ భామ. ఈ పోస్ట్ కింద కొందరు అభిమానులు 'ఎవర్ గ్రీన్ బ్యూటీ' అంటూ కామెంట్లతో ముంచెత్తుతున్నారు. కేవలం కొద్ది నిమిషాల్లోనే ఈ ఫోటోలు లక్షలాది లైకులను సంపాదించుకోవడం తమన్నా క్రేజ్ కు నిదర్శనం. ప్రస్తుతం తమన్నా తన కెరీర్‌లో అత్యుత్తమ దశలో ఉంది. ఒకవైపు సినిమాల్లో నటిస్తూనే, మరోవైపు ఓటీటీ ప్లాట్‌ఫారమ్స్ పై కూడా తన హవా చాటుతోంది. గత ఏడాది వచ్చిన ఓదెల 2 హిట్ అవ్వడంతో ఆమె జోరు పెరిగింది. హిందీలో కూడా వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంది. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలను ఎంచుకుంటూ తన ప్రత్యేకతను చాటుకుంటోంది. సోషల్ మీడియాలో ఆమె ఇచ్చే ఫ్యాషన్ స్టేట్‌మెంట్స్ యంగ్ హీరోయిన్లకు సైతం గట్టి పోటీనిస్తున్నాయి. ఫ్యాషన్ ప్రపంచంలో తనదైన ముద్ర వేస్తూ, ఎప్పటికప్పుడు కొత్త లుక్స్‌తో ప్రయోగాలు చేస్తూ మెస్మరైజ్ చేస్తోంది. ఈ లేటెస్ట్ ఎలిగెంట్ లుక్ తమన్నాలోని అసలైన క్లాస్ ను బయటకు తీసింది. ఇలాంటి మరిన్ని అద్భుతమైన లుక్స్‌తో ఆమె మరింతగా అలరించాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

## మొగుడు స్టార్ హీరో అనే భయం భక్తి లేకుండా..!



భర్త అంటే భయం భక్తి గౌరవం.. ఒకప్పుడు!! ఏకి పారేయడమే ఈరోజుల్లో ట్రెండ్! వెనకటికి ఒక పెద్దాయన పాత రోజులతో పోలుస్తూ ఇలా విశ్లేషించారు. అయితే ఇక్కడ ఎపిసోడ్ లో భార్యకు భర్త పెద్ద సూపర్ స్టార్ అని తెలిసినా అదేమీ టెన్షన్ పెట్టలేదు. నోటికి ఎంత వస్తే అంతా.. ఏది తోస్తే అది భర్తను అనేస్తుంటుంది. అలా ఇప్పటికే ఆ భర్త గారు చాలా చిన్నబుచ్చుకున్నారు. ఈ ఎపిసోడ్ ఎవరి గురించి? అంటే.. బాలీవుడ్ సీనియర్ హీరో గోవింద, ఆయన భార్య సునీత అహూజా గురించే. ఈ మధ్య ఈ జంట నడుమ నడుస్తున్న వివాదం ఇప్పుడు పీక్ స్టేజ్‌కు చేరుకుంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో సునీత తన భర్తపై చేసిన వ్యాఖ్యలు బాలీవుడ్ లో సెన్సేషన్ సృష్టిస్తున్నాయి. తన కామెంట్ల ప్రకారం.. తన భర్త గోవిందాను షుగర్ డాడీ అంటూ సంబోధించింది. సినిమా ఇండస్ట్రీలోకి వచ్చే కొత్త అమ్మాయిల గురించి సునీత ఘాటుగా స్పందించారు. "ఈ రోజుల్లో హీరోయిన్లు కావాలని వచ్చే కొందరు అమ్మాయిలకు టాలెంట్ కంటే కూడా తమ ఖర్చులు భరించే ××షుగర్ డాడీ××లే ముఖ్యం. అందం ఉండదు కానీ హీరోయిన్ అయిపోవాలనుకుంటారు! అని మండిపడ్డారు. అటువంటి వారు సీనియర్ స్టార్లను వలలో వేసుకుని ఆ తర్వాత బ్లాక్ మెయిల్ చేస్తారని సునీత అహూజా ఆరోపించారు. తన భర్త కూడా ఇలాంటి వారి వలలో పడటంపై ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అంతేకాదు గోవిందా వయసు, బాధ్యత గురించి సునీత తీవ్రంగా ప్రశ్నించారు. గోవిందను ఉద్దేశించి ఆమె చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలలో ఇప్పుడు జోరుగా వైరల్ అవుతున్నాయి. "నీకు ఇప్పుడు 63 ఏళ్లు. పెళ్లికి ఎదిగిన కూతురు టీనా (36), కెరీర్ చూసుకోవాల్సిన కొడుకు యష్ (28) ఉన్నారు. ఈ వయసులో ఇలాంటి పనులు చేయడం ఏంటి?" అని నిలదీశారు. యవ్వనంలో తప్పులు చేస్తే అర్థం చేసుకోవచ్చు.. ఎందుకంటే అప్పుడు అందరూ చేస్తారు. కానీ 60 ఏళ్లు దాటాక కూడా ఇలాంటి వార్తల్లో ఉండటం కుటుంబ గౌరవానికి మంచిది కాదు! అని హెచ్చరించారు. నేను క్షమించను... సునీత తన ఆవేదనను వ్యక్తం చేస్తూ ఒకవేళ గోవింద అఫైర్లపై తనకు పక్కా ఆధారాలు దొరికితే ఎప్పటికీ క్షమించనని తేల్చి చెప్పారు. అలాగే తన కొడుకు యష్ కెరీర్ విషయంలో గోవింద ఏమాత్రం సహాయం చేయడం లేదని,షారూఖ్ లేదా అమితాబ్ బచ్చన్ వంటి వారు తమ పిల్లల కోసం ఎంత కష్టపడుతున్నారో చూడమని గోవింద ముఖం మీదే అడిగినట్లు ఆమె వెల్లడించారు.

## నీలి రంగు గౌనులో ఈషా గ్లామర్ హీట్.. స్టన్నింగ్!



బాలీవుడ్ గ్లామరస్ బ్యూటీ ఈషా గుప్తా మరోసారి ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. పారిస్ వేదికగా జరిగిన ఓ ప్రముఖ ఫ్యాషన్ ఈవెంట్ లో ఆమె ధరించిన దుస్తులు ఇప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారాయి. లేత నీలం రంగు ఆఫ్ షోల్డర్ గౌనులో ఈషా గుప్తా అచ్చం దేవకన్యలా మెరిసిపోతోంది. డీప్ నెక్ లైన్ తో డిజైన్ చేసిన ఈ గౌనులో ఆమె తన గ్లామర్ తో స్టన్ అయ్యేలా దర్శనమిచ్చింది. ముఖ్యంగా ఆ డ్రెస్ కింది భాగంలో ఉన్న వెండి రంగు ఎంబ్రాయిడరీ వర్క్ ఆమె లుక్ కు రాయల్ టచ్ ఇచ్చింది. ఈ లుక్ లో ఈషా మేకప్, హెయిర్ స్టైల్ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. పాతకాలపు హాలీవుడ్ హీరోయిన్ల తరహాలో షార్ట్ వేవీ హెయిర్ స్టైల్ తో ఆమె చాలా క్లాసీగా కనిపిస్తోంది. ముదురు ఎరుపు రంగు లిప్ స్టిక్ చెవులకు చిన్న డైమండ్ ఇయర్ రింగ్స్ ధరించి ఎంతో హుందాగా తయారైంది. బాల్కనీలో నిల్చుని ఆమె ఇచ్చిన ఫోజులు, ఆ కిల్లర్ ఎక్స్ ప్రెషన్స్ కుర్రాళ్ళ గుండెల్లో మంటలు పుట్టిస్తున్నాయి. ఇక ఈషా గుప్తా కెరీర్ విషయానికి వస్తే.. 'జన్నత్ 2' సినిమాతో బాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. తొలి సినిమాతోనే తన గ్లామర్ తో, నటనతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత 'రుస్తుం', 'బాద్ షాహో', 'టోటల్ ధమాల్' వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. కేవలం నటిగానే కాకుండా, తన బోల్డ్ నెస్ తో ఇండస్ట్రీలో ప్రత్యేకమైన ఇమేజ్ క్రియేట్ చేసుకుంది.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY BOLLEPAKA RAJESH,PRINTED AT AMULYA PUBLICATIONS & PRINTERS GRAPHICS,H-NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA,DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151."PUBLISHED AT H.NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA, DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.EDITOR : BOLLEPAKA RAJESH,RNI: TELTEL/2023/88710,"CELL:9493669669, MAIL ID:telanganamuchatlu.in@gmail.com,Website:telanganamuchatlu.in